నీలగిరి ఎక్స్ ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 126 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 3-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

కూర్మిలోన లేదు కులమత భేదమ్ము
తనువులుండు రెండు తలపునొకటె
ప్రాణమున్నవరకు ప్రాణస్నేహితులుగ
కలతలేమిలేక కలిసిసాగు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## నవభారత్ శత్రువులకు కాలభైరవుడు

- భారత దేశ శత్రువులు భూగర్భంలో కూడా బ్రతికి ఉండరాదు
- ఆపరేషన్ సిందూర్‌ను ఎవరైనా తమాషా అని పిలుస్తారా
- ఆపరేషన్ సింధూర్ సక్సెస్ వల్ల విపక్ష నేతలకు కడుపు నొప్పి
- విశ్వనాథుడి ఆశీర్వాదంతో ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయ్యింది
- మన సైనిక బలగాలను కాంగ్రెస్ నిత్యం అవమానిస్తోంది
- వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ

**వారణాసి**

ఆధునిక భారత దేశం శత్రుదేశాలకు కాలభైరవుడు అవుతాడని ప్రధాని మోదీ అన్నారు. తన స్వంత నియోజకవర్గం వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. భారత దేశ శత్రువులు భూగర్భంలో కూడా బ్రతికి ఉండరాదు అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ గురించి ఆయన ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పార్టీ వైఖరిని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్‌ను తమాషా అని పేర్కొన్న కాంగ్రెస్‌ను తప్పుపట్టారు. తాజాగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎంపీ పరిణీతి షిండే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌ను ఎవరైనా తమాషా అని పిలుస్తారా

-మిగతా 2 లో

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

**దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్**



**పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది**

- దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,**

దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల

-మిగతా 2 లో




# ట్రంప్ మాటలు...అబద్ధం

**ట్రంప్ చెంప ఛెళ్లుమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్**

- డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటపై ఏఐ దిమ్మతిరిగే సమాధనం
- భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు

**న్యూయార్క్,**

ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక

-మిగతా 2 లో



## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బీజేపీకి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

**న్యూఢిల్లీ,**

మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు-

-మిగతా 2 లో







# హైదరాబాద్ లో పుట్టగొడుగుల్లా హాస్టళ్లు

**కనీస పర్యవేక్షణ కరువు**

- ప్రైవేటు విద్యాసంస్థలకు అనుబంధంగా ఏర్పాటు
- వసతి పేరుతో విద్యార్థుల నుంచి అడ్డగోలు వసూళ్లు
- కనీస హాస్టళ్ల పర్యవేక్షణ కరువు
- కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల అవస్థలు
- ' నీలగిరి ఎక్స్ ప్రెస్ ' ఎక్స్ క్లూజివ్

**హైదరాబాద్ ఆగస్టు 02 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

హాస్టళ్ల నిర్వహణ నేటి రోజుల్లో లాభసాటి వ్యాపారంగా మారింది. విద్యాసంస్థలకు అనుగుణంగానేగాక వర్కింగ్ మెన్, ఉమెన్ హాస్టళ్ల పేరుతో కుప్పలుతెప్పలుగా వసతి గృహాలు పుట్టుకొస్తున్నాయి. అసలు హాస్టళ్ల ఏర్పాటు, నిర్వహణపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ప్రభుత్వపరంగా ఓ శాఖ అంటూ లేకపోవడంతో నిర్వాహకులకు ఆడిందే ఆటగా తయారైంది. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో నిర్వహిస్తున్న హాస్టళ్ల పర్యవేక్షణ బాధ్యత పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ అధికారులపై ఉంటుంది. ఆయా హాస్టళ్లపై అవసరమైతే కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల అజమాయిషీ కూడా ఉంటుంది. దీంతో మెనూ, ఇతర సౌకర్యాల కల్పనపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటారు.

-మిగతా 11 లో






## కాళేశ్వరం కేసులో కేసీఆర్ పక్కా దోషి

- కమిషన్ విచారణలో అదే తేలింది
- సొంత లాభం కోసం లక్షకోట్లు వృథా చేసిన కేసీఆర్
- అందుకు మూల్యం చెల్లించక తప్పదు: పీసీసీ చీఫ్

**సంగారెడ్డి,**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర

-మిగతా 2 లో

## ఆయన దగ్గర ఆటమ్ బాంబు ఉంటే పేల్చనివ్వండి'



- రాహుల్‌గాంధీపై రక్షణ మంత్రి సెటైర్

**న్యూఢిల్లీ,**

అధికార బీజేపీ కి మేలు చేసేలా కేంద్ర ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని, అందుకు సంబంధించి తన దగ్గర ఆటమ్ బాంబు లాంటి సాక్ష్యం ఉందని శుక్రవారం కాంగ్రెస్ ఎంపీ , లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్ ఇచ్చారు.రాహుల్‌గాంధీ దగ్గర ఆటమ్ బాంబు ఉంటే పేల్చనిద్దామని, కానీ ఆ పేలుడులో ఎలాంటి హాని జరగకుండా ఆయనను ఆయన కాపాడుకోవాలని రక్షణ మంత్రి ఎద్దేవా చేశారు. 'రాహుల్‌గాంధీ తన దగ్గర ఆటమ్ బాంబు ఉందంటున్నాడు. ఉంటే ఒకసారి ఆయన దాన్ని పేల్చాలి.

-మిగతా 2 లో

## దానంతో పాటు ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత !..



- స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు?
- ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా? వేయరా?
- బీఆర్ఎస్ వద్ద బలమైన ఆధారాలు..!
- దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై మాత్రమే అనర్హత వేటు పడే ఛాన్స్

**హైదరాబాద్,ఆగస్టు 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు ఖాయమన్న చర్చ జోరుగా సాగుతోంది. వీరు పార్టీ ఫిరాయించినట్లు బలమైన ఆధారాలు ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. మిగతా ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్లు సూచిస్తున్నట్లు సమాచారం. పార్టీ ఫిరాయించిన

-మిగతా 2 లో

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

(మొదటి తరువాయి)

మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్య్రం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్ల దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

(మొదటి తరువాయి)

తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.

ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ



మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# దానంతో పాటు ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత !..

(మొదటి తరువాయి)



ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టు స్పీకర్ కు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా? వేయరా? అన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లలో విజయం సాధించి మేజిక్ ఫిగర్ సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ పార్టీ 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కించుకుంది. అయితే.. ఇందులో 10 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వీడి అధికార కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీ మారిన వారిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, శేరిలింగంపల్లి - అరికెపూడి గాంధీ, జగిత్యాల-సంజయ్, పటాన్ చెరు- గూడెం మహిపాల్ రెడ్డి, చేవెళ్ల - కాలె యాదయ్య, రాజేంద్రనగర్ - ప్రకాశ్ గౌడ్, గద్వాల కృష్ణ మోహన్ రెడ్డి, బాన్సువాడ-పోచారం శ్రీనివాస రెడ్డి ఉన్నారు. ఈ పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ఖాయమని.. వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ చెబుతోంది. అయితే.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై మాత్రమే అనర్హత వేటు పడే ఛాన్స్ ఉందన్న చర్చ సాగుతోంది. వీరు పార్టీ ఫిరాయించనట్లు బలమైన ఆధారాలు ఉన్నాయని.. మిగతా వారికి సంబంధించి అలాంటి ప్రూఫ్స్ లేవని ప్రచారం జరుగుతోంది. ఇందులో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కడియం శ్రీహరి కూతురు కావ్య వరంగల్ ఎంపీగా పోటీ చేశారు. ఆమె తరపున శ్రీహరి విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి కావ్యను గెలిపించాలని అనేక సభల్లో కోరారు.

**- బీఆర్ఎస్ వద్ద బలమైన ఆధారాలు..**

ఇందుకు సంబంధించిన వీడియోలు, న్యూస్ పేపర్లలో ప్రచురిమైన క్లిప్ లను బీఆర్ఎస్ ఇప్పటికే స్పీకర్ తో పాటు కోర్టులకు అందించింది. తెల్లం వెంకట్రావు సైతం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం పని చేసిన వీడియోలు బీఆర్ఎస్ వద్ద ఉన్నాయి. ఈ ఆధారాలతో ఈ ముగ్గురిపై వేటు ఖాయమన్న చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్లు సూచిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో తప్పా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనొద్దని స్పష్టం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ జారీ చేసే విప్‌లను ఫాలో కావాలని చెబుతున్నారు. ఇంకా అవసరం వచ్చినప్పుడల్లా తాము బీఆర్ఎస్ లోనే ఉన్నామని చెప్పాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు ఈ సూచనలు ఫాలో అవుతున్నారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఏకంగా తన ఫొటోలను కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలలో వేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను బీఆర్ఎస్ లో గెలిచానని.. ఇలా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికే ఆ ఎమ్మెల్యే వ్యూహాత్మకంగా ఇలా చేశారన్న చర్చ సాగుతోంది.

నవభారత్ శత్రువులకు

# కాలభైరవుడు

(మొదటి తరువాయి)

అని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ వల్ల విపక్ష నేతలకు కడుపు నొప్పి పుడుతోందన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశామన్న వాస్తవాన్ని కాంగ్రెస్ కానీ, దాని మిత్రులు జీర్ణించుకోలేకపోతున్నట్లు చెప్పారు. విశ్వనాథుడి ఆశీర్వాదంతో ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామన్నారు.కాశీలో ఉన్న మాస్టర్లను అడగాలనుకుంటున్నానని, భారత శక్తిపై మీరు గర్వంగా ఫీలవ్వడం లేదా అని ప్రధాని అన్నారు. భారత్‌లో తయారీ అయిన ఆయుధాలు ఆపరేషన్ సింధూర్ సమయంలో తమ సత్తాను చాటినట్లు చెప్పారు. పాకిస్థాన్‌లో ఉన్న చాలా వైమానిక స్థావరాలు ఇంకా ఐసీయూ స్థితిలోనే ఉన్నాయని, పాకిస్థాన్ బాధపడుతోందని, దాన్ని ఎవరైనా అర్థం చేసుకోగలరని, కానీ కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు మాత్రం పాకిస్థాన్ బాధను చూడలేకపోతున్నారని ప్రధాని అన్నారు. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే వాళ్లు పాకిస్థాన్‌లోనూ, ఇండియాలోనూ ఏడుస్తున్నారని విమర్శించారు. మన సైనిక బలగాలను కాంగ్రెస్ నిత్యం అవమానిస్తోందని, ఆపరేషన్ సింధూర్‌ను తమాషా అని పిలుస్తోందని మోదీ అన్నారు. కాంగ్రెస్ వ్యాఖ్యలను సిగ్గులేని చర్యగా ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదులను ఇప్పుడు ఎందుకు చంపారని సమాజ్‌వాదీ పార్టీ అడుగుతోందని, వాళ్లను పిలిచి.. చంపాలా వద్దా అని అడగాలా, లేదంటే వాళ్లు పారిపోయే వరకు వేచి చూడాలని అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతదేశ రుద్ర స్వరూపాన్ని ప్రపంచం తిలకించిందని, ఇప్పుడు నవ భారతం శత్రువులకు కాలభైరవుడిగా మారినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు.

# ట్రంప్ మాటలు...అబద్ధం

(మొదటి తరువాయి)

వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి.భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' -జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఏఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

# కాళేశ్వరం కేసులో కేసీఆర్ పక్కా దోషి

(మొదటి తరువాయి)

రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఆయన దగ్గర ఆటమ్ బాంబు ఉంటే పేల్చనివ్వండి'

(మొదటి తరువాయి)



అయితే ఆ పేలుడు ఎలాంటి హాని జరగకుండా ఆయనను ఆయన కాపాడుకోవాలి' అని వ్యాఖ్యానించారు.అధికార బీజేపీ కోసం ఈసీ ఓట్ల చౌర్యానికి పాల్పడుతుందంటున్న రాహుల్‌గాంధీ తన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని రక్షణ మంత్రి హెచ్చరించారు. లేదంటే శనివారం పూట నిప్పుతో ఆడుకోవడమైనా ఆపాలని వార్నింగ్ ఇచ్చారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్లో భూకంపం సృష్టించబోతున్నాడని గతంలో కూడా ఆయన మనుషులు హంగామా చేశారని రాజ్‌నాథ్ గుర్తుచేశారు.కానీ రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో మాట్లాడినా ఎలాంటి భూకంపం రాలేదని, పైగా ఆ ప్రసంగం తడిచిన పటాసు లెక్క తుస్సుమన్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చేతికి ఎమర్జెన్సీ రక్తపు మరకలు ఉన్నాయని రాహుల్‌గాంధీ గుర్తుపెట్టుకోవాలని, వైరిపక్షాలపై నోటికొచ్చిన ఆరోపణలు మానుకోవాలని రాజ్‌నాథ్ హితవుపలికారు.

## 2025 ఆగస్టు 3, ఆదివారం




మాసం -పక్షం
శ్రావణ మాసం (అమాంత)
శుక్లపక్షం
తిథి
నవమి తిథి - రాత్రి 9:46 వరకు
దశమి తిథి -ఆ తరువాత ప్రారంభమవుతుంది
నక్షత్రం
జ్యేష్ఠ నక్షత్రం -రాత్రి 12:16 వరకు
ములా నక్షత్రం - ఆ తరువాత ప్రారంభమవుతుంది
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:26 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 - 12:52
అమృతకాలం: రా. 2:25 - 4:08
అశుభ సమయాలు
రాహుకాలం: సా. 5:17 -6:53
యమగండం: మధ్యాహ్నం 12:22 - 1:57
దుర్ముహూర్తం: సా. 4:02 - 4:54
వర్జ్యం: మ. 12:59 - 2:42

# ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యం

## -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలలో భాగంగా మున్సిపల్ కార్మికులకు ఉచిత కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మొత్తం 166 మంది మున్సిపల్ కార్మికులకు కిట్లు అందజేశారు. అనంతరం 9వ వార్డులోని మల్లికార్జున్ కాలనీలో పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం. ప్రజలకు మౌలిక సదుపాయాలు, శుభ్రత, మంచినీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు వంటి అంశాల్లో ఎటువంటి లోటుపాటులుండకుండా చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని వార్డుల్లో అభివృద్ధి పూర్తయ్యేలా కార్యచరణ రూపొందించాం" అని తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు రూ.2500 బోనస్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, వెంకట్ రాం రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, అందే మోహన్ ముదిరాజ్, శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, ఖదీర్, వాసు, నల్లమోని శ్రీధర్, అర్జున్ లక్ష్మన్, బాల గంగాధర్ తిలక్, కొప్పునూరి ప్రవీణ్, సాయి వంశీ, జయ ప్రకాష్, శ్రీశైలం గౌడ్, రాజేష్ గౌడ్, మాధువలు యాదవ్, దిలీప్, గణేష్ రాథోడ్, శ్రీనివాస్, జగన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, ప్రదీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

# సమస్య ఎక్కడుంటే ... అక్కడికి నేనే వస్తా

### పెద్దపులి నాగారం డ్రైనేజ్ సమస్యపై స్పందించిన జర్నలిస్ట్ శ్రీకాంత్



**మహేశ్వరం, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామం ఐదవ వార్డులో నెలకొన్న డ్రైనేజ్ సమస్యపై జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ స్వయంగా స్పందించారు. "సమస్య ఎక్కడుంటే అక్కడికి నేనే వస్తా" అంటూ గ్రామాన్ని సందర్శించి, స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.వర్షాకాలంలో డ్రైనేజ్ కృంగిపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో నిధుల లేమి కారణంగా పనులు నిలిచిపోయాయని కార్యదర్శి వెల్లడించారు. దోమల మందు పిచకరిలోనూ జాప్యం జరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యల పరిష్కారంపై విన్నవించగా, ప్రజా సమస్యలే తన ప్రాధాన్యమని ఎమ్మెల్సీ రాజు స్పష్టం చేశాడు.

# వనపర్తి మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలిగా పిన్నం వసంత ఏకగ్రీవం



**వనపర్తి,ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలిగా పిన్నం వసంతని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.గతంలో ఆమె ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలిగా విజయవంతంగా సేవలు అందించారు. విజయదశమి, వినాయక చవితి, అమ్మవారి పూజల వంటి అనేక పండుగలను ఘనంగా నిర్వహించి సంఘంలో విశేష కీర్తి పొందారు. ఈ కృషిని గుర్తించి, మరోసారి ఆమెను ఏకగ్రీవంగా నాయకత్వ బాధ్యతలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వనపర్తి పట్టణ గౌరవ అధ్యక్షుడు నాగబండ్ యాదగిరి, అల్లంపూర్ జోగులాంబ వాసవి అన్నపూర్ణ నిత్యాన్న సత్రం ఉపాధ్యక్షుడు పూరి బాలరాజు, సంఘానికి చెందిన పెద్దలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పిన్నం వసంత. తనను మహిళా అధ్యక్షురాలిగా ఎన్నిక చేసినందుకు సంఘ అధ్యక్షుడు బచ్చు రాము కి, పట్టణ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దీవెనలతో నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తాను" అని పేర్కొన్నారు.

# కాన్పు అయిన వెంటనే తల్లిపాలు బిడ్డకు పట్టించాలి




**వనపర్తి,ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాన్పుఅయినవెంటనే ముర్రుపాలుపుట్టిన బిడ్డకు గంటలోపుపట్టిస్తే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని వనపర్తి ఐసిడిఎస్ సిడిపిఓఅజీరా అన్నారు.
శనివారం జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డ అంగన్వాడి కేంద్రంలోతల్లిపాల వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని,తల్లిపాల వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని అన్నారు.9 నెలలు నిండిన వెంటనే డెలివరీ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసాన చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రచన, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి,ఏఎన్ఎం తిరుమల రాణి శ్రీదేవి, ఉమారాణి, అంగన్ వాడి టీచర్ శ్రీదేవి, ఆశా కార్యకర్త శైలజ, అంగన్వాడీ హెల్పర్ లావణ్య, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి నగర్ అసోసియేషన్ ఆఫీస్ అభివృద్ధి కోసం 50 వేల రూపాయలు అందజేత



**కూకట్ పల్లి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల, బస్తీలకు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ అసోసియేషన్ ఆఫీస్ అభివృద్ధి కోసం 50 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో డివిజన్లో వారీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని డివిజన్ అభివృద్ధి విషయంలో తన వంతు పాత్ర ఉంటుందని తెలియజేశారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరా ఉందా..? లేదా..?



**ఆమనగల్లు, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు విద్యానగర్ కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతోందా..? లేదా..? అనే సందేహం నెలకొంది. శనివారం విద్యానగర్ కాలనీ వాసులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాలనీ అధ్యక్షులు యం.ఎ. పాషా ఈ అంశాన్ని ప్రస్తావించారు. వారు మాట్లాడుతూ, మూడు సంవత్సరాల క్రితం కాలనీలో మిషన్ భగీరథ గుంతలు తవ్వి, కనెక్షన్ కోసం ఏర్పాట్లు చేసినప్పటికీ ఇప్పటివరకు నీటి సరఫరా ప్రారంభం కాలేదని తెలిపారు. కాలనీలోని ఇళ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా అందించాలన్న అభ్యర్థనతో సంబంధిత అధికారులను ఎన్నిసార్లు సంప్రదించినా, ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆమనగల్లు పట్టణంలోని అతిపెద్ద కాలనీగా గుర్తింపు పొందిన విద్యానగర్ కాలనీకి ఇప్పటివరకు మిషన్ భగీరథ నీటి సరఫరా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కాలనీలోని ప్రతి ఇంటికి నీటి కనెక్షన్ ఇవ్వాలని మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించామని, అయినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని అన్నారు.ఈ సమస్యపై అధికారులు స్పందించకపోతే, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం రూపంలో సమస్యను తీసుకెళ్లనున్నట్లు పాషా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాలనీ ప్రముఖులు రాములు, అంకయ్య, మల్లయ్య, రఘుమాచారి, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్‌నగర్, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. నియోజకవర్గానికి చెందిన 62 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.35 లక్షల 28 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన సంద సత్యనారాయణకు చెక్కును అందజేస్తూ, పార్టీకి అతీతంగా అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సంద సత్యనారాయణ మాట్లాడుతూ "అందరినీ సమానంగా చూసే కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు నా వంతు సహాయం చేస్తాను" అని తెలిపారు. ఎమ్మెల్యే శంకరన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయికల్ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, సంద నరసింహ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయాన్ని అభినందించారు.

# ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత

## - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండలంలోని లింగసానిపల్లి గ్రామంలో పునర్నిర్మాణంలో ఉన్న శివాలయ, రామాలయాలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.
కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ "దేవాలయాల పునర్నిర్మాణం మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించే విలువైన సంపద. వీటిని కాపాడుకోవడం మన బాధ్యత. సమాజంలో భక్తి భావం, శాంతి పెంపొందించేందుకు దేవాలయాలు గొప్ప మార్గాలు. లింగసానిపల్లి గ్రామంలో శివాలయ, రామాలయ నిర్మాణం ఎంతో గొప్పగా జరుగుతోంది. ఈ అభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి విశేషంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. మా దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధికి తోడ్పాటును అందించినందుకు ఆనందంగా ఉంది. ఆయన ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మరిన్ని గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సంగెం రాములు, శేఖర్ రెడ్డి, వినోద్ రెడ్డి, బృంగి కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సత్యం, శ్రీనివాసాచారి, మల్లయ్య, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా పార్టీ వాణి ప్రజల్లోకి వెళ్లాలి

**– టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్పల్లి, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కూకట్పల్లి నియోజకవర్గంలోని శ్రీ హేమదుర్గ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ మాట్లాడుతూ, సోషల్ మీడియా కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలని, పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజలకు చేరే ప్రధాన వేదిక సోషల్ మీడియానే. మీరు ఈ వేదికను ఒక ఆయుధంలా ఉపయోగించి, పార్టీ వాయిస్‌ను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలి" అని అన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. త్వరలోనే నియోజకవర్గానికి సంబంధించి కొత్త కమిటీని నియమిస్తామని బండి రమేష్ తెలిపారు. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా కార్యకర్తల పాత్ర కీలకమని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

# బాలాపూర్ మండల ఆఫీసులో ఏం జరుగుతుంది

**-ఎంక్వయిరీకి ఒకరు.. అప్లోడ్ మరొక్కరు**
**-అయోమయంలో జల్ పల్లి మున్సిపల్ వార్డు ఆఫీసర్లు. మరియు ఆందోళనకు గురవుతున్న పేద ప్రజలు**



**బాలాపూర్,ఆగస్టు 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము జల్ పల్లి మున్సిపాలిటీలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డు లేని పేద ప్రజలకు రేషన్ ఉండాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి రేషన్ తో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఉండాలని నిర్ణయానికి కట్టుబడి ఆఫీసర్ల సహాయంతో ప్రతి వార్డులలో తిరిగి ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరడంతో ప్రతిరోజు ప్రతి వార్డులలో తిరిగి ఎంక్వయిరీ చేస్తూ అప్లికేషన్ ఫామ్స్ బాలాపూర్ మండల్ ఆఫీస్ మరియు రెవెన్యూ ఆఫీస్ పంపియగా ఇవి చెల్లవు అని మళ్లీ పంపడంతో ప్రజలు వార్డు ఆఫీసర్లు ఆందోళనకు గురవుతున్నారు వార్డు ఆఫీసర్లు మాట్లాడుతూ ఎంక్వయిరీ ఒకరు అప్లోడ్ మరొక్కరు చేయడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి ఇప్పటికైనా మండల రెవెన్యూ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ ఇలాంటి పరిస్థితిపై చర్య తీసుకుని ఎంక్వయిరీ అప్లోడ్ ఒక్కరికే అప్పగించాలని వార్డు ఆఫీసర్లు కోరుతున్నారు.. ఆఫీసర్ వెంకటపతి, లోకేష్, శ్రీనివాస్, సంతోష్, సుదర్శన్, విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే

**-కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్**
**-10 శాతం ముస్లింల రిజర్వేషన్ తొలగించాల్సిందే**
**-ధర్నా చౌక్ ధర్నాలో పాల్గొన్న సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి**



**సరూర్ నగర్,ఆగస్టు 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్.. కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున.. బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు.. హైదరాబాద్ పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా అందరూ కూడా ముక్త కంఠంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆకుల శ్రీవాణి డిమాండ్ చేశారు. అదేవిధంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# బీసీల హక్కుల కోసం బీజేపీ మహాధర్నా

**-ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో రవికుమార్ యాదవ్ నేతృత్వంలో బహుజన గళం**



**హైదరాబాద్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలపై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న కపట వైఖరికి నిరసనగా బీజేపీ తెలంగాణ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక మాత్రం బీసీ సంక్షేమం గురించి మౌనంగా ఉండటం, 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం కేటాయించి, బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే ఇవ్వడం వంటి అంశాలపై బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ నేతృత్వంలో శేరిలింగంపల్లి బీజేపీ శక్తిని ప్రదర్శించింది. "బీసీల హక్కుల కోసం పోరాడుతున్న బీజేపీ మాత్రమే నిజమైన బహుజన పార్టీ" అని రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక బీసీ సంక్షేమానికి 20,000 కోట్ల నిధులు, బీసీ యువతకు రుణాలు అందిస్తామన్న హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ, మాయమాటలతో బీసీలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. "42 శాతం రిజర్వేషన్లు ఇప్పించేవరకు పోరాటం కొనసాగుతుంది" అనే మాటలతో బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రవికుమార్ యాదవ్ ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ప్రజల సమస్యలపై నిత్యం స్పందిస్తూ "గడప గడపకు రవన్న" పేరుతో పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. మార్కెటింగ్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన ఈ యువ నేతకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది.

# పండగలా తల్లిదండ్రుల పాదపూజ





**మాడ్గుల, ఆగస్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఆనందత్సోవాల మధ్య కన్నుల వండుగలా సాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, సర్దార్ నాయక్ అధ్యక్షత ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు ఆచార్య రమేశ్ గురుజీ, వందేమాతరం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బట్టు నర్సిరెడ్డి, ముఖ్య అథితిగా హాజరై. సరస్వతి దేవి పూజా, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆచార్య రమేష్ గురుజీ వారం రోజులపాటు విద్యార్థులకు వివిధ రకాల యోగా, నృత్య శిక్షణ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈమేరకు తల్లిదండ్రుల పాదపూజ ఏర్పాటు చేయగా సంప్రదాయ పద్దతిలో చిన్నారుల చేత తల్లిదండ్రుల పాదాలను కడి గించి పూజ నిర్వహించారు. ఈసంధర్భంగా మాధవరెడ్డి కార్యక్రమాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. ప్రస్తుత జీవన పోరాటంలో ఉరుకులు పరుగుల జీవితాలతో తల్లిదండ్రులు పిల్లల మధ్య దూరం పెరిగిపోయి బంధుత్వం విలువలు హరించుకుపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాదపూజ వంటి కార్యక్రమంతో చిన్నారులకు తల్లిదండ్రుల పట్ల గౌరవ మ ర్యాదలు, బాధ్యతలు సూచిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం. యోగా గురువు ఆచార్య రమేష్ గురూజీ, ప్రధానోపాధ్యాయులు సర్దార్ నాయక్ ఆరోగ్య సూత్రాలతోపాటు, తల్లిదండ్రులను గౌర వించడం, సేవ చేయడం వంటి వాటిని ఉపదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్, పర్వతాలు, రవీందర్, ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, లక్ష్మీపతి గౌడ్, సత్యనారాయణ, తిరుపతి గౌడ్, శ్రీను, అనూష, పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాల్గొనగా కార్యక్రమాన్ని తిలకించడానికి ప్రజలు సైతం భారీగా తరలివచ్చారు. ఈమేరకు చిన్నారుల చేత నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**పాలడుగు ప్రభావతి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**




**నల్లగొండ టౌన్,ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలె బోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని చెప్పిన హామీ కూడా మరిచిపోయారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. విద్యా, వైద్యం ఉచితంగా అందించాలి" అని అన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. ఇప్పుడు ప్రతి గ్రామానికి బెల్ట్‌షాప్ అనుమతించడం అనాలోచిత చర్య. మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నాయి. చిన్నారులపై జరిగిన కేసుల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ వేగవంతం చేయాలి. 3 నుంచి 6 నెలల్లోనే నిందితులకు శిక్షలు ఖరారు చేయాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయిలో పరిశీలన చేపట్టి, మహిళల సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని" ఐద్వా వర్గాలు ప్రకటించాయి.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిట్టా సరోజ, జిల్లా ఆఫీసు బేరర్లు ఎండి సుల్తానా, దామెర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

**శివపల్లిలో తల్లిపాల వారోత్సవాలు**



**నర్సాపూర్, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నర్సాపూర్ మండలం శివపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కళ మాట్లాడుతూ "పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలి. డబ్బా పాలు ఆరోగ్యానికి హానికరం" అని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. తల్లులు, బాలింతలు, గర్భిణీలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ నిధులపై హర్షం

**కేశపట్నంలో బీజేపీ నేతల ఆనందం, రైతులకు స్వీట్లు పంపిణీ**



**కేశపట్నం, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ 20వ విడత నిధులు జమ చేసినందున బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ మాట్లాడుతూ, "జవాన్, కిసాన్‌లకు ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వం ఇది" అని అన్నారు.వారణాసి నుండి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటేష్, అలివేలు సమ్మిరెడ్డి, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేల అనర్హత మీద... గొంతుచించుకునే నైతిక అర్హత లేదు

కప్పాటి పాండురంగా రెడ్డి



**కందుకూర్,ఆగస్టు 02 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకుపోయిందే కేసీయార్ కదా అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రములో విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ. వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా టిఆర్ఎస్ అధినేత కెసిఅర్ ఒంటెద్దు పోకడలను నచ్చని శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ నుండి నాడు కాంగ్రెస్ పార్టీ లో చేరితే కెసిఅర్ ఏమన్నాడు. రాజశేఖరరెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లుగా కొంటున్నాడు అన్న కేసిఅర్ తాను అధికారం లోకి వచ్చాక తెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్,పి నుండే కాకుండా సిద్దాంతాలకు మారుపేరుగా చెప్పుకొనే కమ్యూనిస్టు పార్టీలనూ కూడ వదల్లేదు అసలు బీఆర్ఎస్ తప్ప మరో పార్టీయే ఉండకూడదనే అప్రజాస్వామిక, నియంత పోకడలతో కదా నానా ప్రయత్నాలు, ప్రలోభాలు చివరకు సైద్ధాంతిక నిబద్ధత అని పదే పదే చెప్పుకునే పార్టీల సభ్యులను కూడా పొల్యూట్ చేసి, పార్టీ మార్పించి, లేదా కోవర్టులుగా మార్చుకునిఎన్ని, ఎన్నని, ఎన్నెన్నని ప్రలోబాలు,కుట్రలు,కుంతంత్రాలు చేసారు. 2014 లో కాంగ్రెస్ తరుపున 21 మంది ఎమ్మెల్యేలు అందులో ఏడుగురిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుండి 15 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో 12 మందిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు, వైసిపి నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను ఒక ఎంపిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. బిఎస్పి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే వారిని చేర్చుకున్నారు. ఎంపిల విషయానికి వస్తే కాంగ్రెస్ నుంచి నల్గొండ నుండి ఎంపిగా గెలిచిన గుత్తా సుంఖేందర్ రెడ్డిని, టిడిపి నుండి చామకూరా మల్లారెడ్డి ని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీలను బిఆర్ఎస్ లో చేర్చుకుని మండలినలో కాంగ్రెస్ లేకుండా చేసింది బిఆర్ఎస్ పార్టీ. 2018 లో ప్రజలు బిఅర్ఎస్ కి 88 సీట్లతో మంచి మెజారిటీ ఇచ్చినా కెసిఅర్ పిరాయింపులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది గెలిస్తే 12 మందిని టిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం నుండి ఇద్దరు గెలిస్తే వారిద్దిరినీ బిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. ఇంత అప్రజాస్వామ్యకంగా వ్యవరించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నకలకూ సిద్దం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. అని పాండురంగా రెడ్డి అన్నారు.




## జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త

-అందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల బహుజన గళం



**అందోల్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనహిత పాదయాత్రలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ఉప్పుల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో ఈ పాదయాత్ర ఘనంగా సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ కేంద్ర మంత్రి వివేక్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, నందిమల యాదయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 5న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ

-పేదలకు సన్నబియ్యంతో కడుపునిండా భోజనం: కెఎల్ఆర్

**మహేశ్వరం ఆగస్టు 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులను ఈనెల 5న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత, నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న



గుర్తు చేశారు.బాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి. అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయి.మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు... రేషన్ కార్డుల లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కిచ్చెన్నగారు కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ మంత్రి శ్రీధర్ బాబు సభకు తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ నేతలకు సూచించారు.అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే... అప్ డేట్ కాకున్నా... తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు.

## కడ్తాల్ విద్యుత్ లైన్ సమస్యపై తీన్మార్ మల్లన్నను కలిసిన రైతులు

రైతుల న్యాయానికి మద్దతుగా యువజన సంఘాల ప్రతినిధులు



**కడ్తాల్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 765 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటుతో కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంగా ఉన్న భూములకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసిన రైతులు, తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతులకు న్యాయం చేయాలని, భూములపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, బీసీ సంఘం కడ్తాల్ మండల అధ్యక్షులు పిప్పల్ల వెంకటేష్, కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కదారి రామకృష్ణ, రావుల కుమార్ గౌడ్, గూడూరు పెంటారెడ్డి, కందికంటి కేశవులు గౌడ్, కందికంటి శ్రీరాములు గౌడ్, గంట శ్రీనివాస్, శివశంకర్, గుదా పర్వతాలు యాదవ్, గుదా రాములు యాదవ్, గూడూరు శివరాం రెడ్డి, జంబుల అభిలాష్ రెడ్డి, కండేకర్ శ్రీను, గోరేటి కృష్ణ యాదవ్, కలే వెంకటేష్, మహేష్, కృతిక మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొర్ర గౌతమి

రాంసింగ్ నాయక్



**దేవరకొండ,ఆగస్టు 02(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ ఎన్నికైనారు. ఈమేరకు శుక్రవారం యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. రాష్ట్ర ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ లు ఒక ప్రకటన విడుదల చేశారు.కాగా యువజన కాంగ్రెస్ నిర్వహించిన ఇందిరా ఫెలో. శక్తి అభియాన్ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు. నియామకం చేసినట్టు తెలిపారు. కాగా మొన్నటి వరకు గౌతమి మైనంపల్లి ఎంపీటీసీగా కొనసాగుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మైనంపల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గౌతమి భర్త రాంసింగ్ నాయక్ ఎమ్మెల్యే బాలునాయక్ కి ప్రధాన అనుచరీడుగాఉన్నారు తన ఎన్నికకు సహకరించిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ కి, ఇంచార్జ్ కృష్ణ అలువరు కి,శక్తి అభియాన్ ఇంచార్జ్ మనీష్ శర్మ కి, రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ కి,ఇంఛార్జి ఖాలీద్ కి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కి ,శక్తి అభియాన్ రాష్ట్ర ఇంఛార్జి సౌజన్యకి,శివాలాల్ కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ పంటపై రైతులు మక్కువ చూపాలి

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు: వ్యవసాయ అధికారి ఉమాపతి



**నర్సాపూర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఒక ఎకరంలో వరి పంటకు అవసరమైన పెట్టుబడితో మూడు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చని, రైతులు ఈ పంటపై మక్కువ చూపాలని ఎలిగేడు వ్యవసాయ అధికారి ఉమాపతి సూచించారు. శనివారం నర్సాపూర్ గ్రామంలో రైతు కొత్తిరెడ్డి మల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రెండున్నర ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. గత సంవత్సరం ఐదు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసిన మల్లారెడ్డి, తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో లాభదాయకంగా ఉందని తెలిపారు. అంతర పంటలుగా పత్తి, నువ్వులు, కూరగాయలు సాగు చేయవచ్చని, నాలుగేళ్ల తర్వాత ఆయిల్ ఫామ్ నుంచి అధిక దిగుబడి లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం 90 శాతం వరకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, మొక్కలు, నిర్వహణ ఖర్చులకు సబ్సిడీ అందిస్తున్న నేపథ్యంలో రైతులు ఈ వాణిజ్య పంట వైపు మొగ్గు చూపుతున్నారు . ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఏకాగ్రత అనేది బలహీనత కాదు అదొక నైపుణ్యం




**ఒకప్పుడు పుస్తకాల్లో మునిగిపోయే పిల్లలు**
**ఇప్పుడు ఐదు నిమిషాల వీడియో పూర్తిగా చూడలేని స్థితి!**

**ఒకప్పుడు మట్టి బొమ్మలతో గంటల తరబడి ఆడే తరం**
**ఇప్పుడు రెండు నిమిషాలు ఫోన్ లేకుంటే చిరాకు పడే తరం!**

**ఈ మార్పుకి అసలు కారణం ఏంటి? పిల్లల ఏకాగ్రత తగ్గిపోందా? లేక డిజిటల్ ప్రపంచమే వారి మనస్సును చెదరగొడుతోందా?**

సాధారణంగా చూస్తే పిల్లల్లో ఏకాగ్రత లోపించినట్లే అనిపిస్తుంది. కానీ శాస్త్రీయంగా పరిశీలిస్తే అసలు కథ వేరే ఉంది. దీనికి మూలం డోపమైన్ అనే మెదడు రసాయనం. చాక్లెట్ తిన్నా, వీడియో గేమ్ గెలిచినా, ఇన్‌స్టాగ్రామ్ లైక్ వచ్చినా– మెదడు ఈ కెమికల్‌ను విడుదల చేస్తుంది. దాంతో తక్షణ ఆనందం లభిస్తుంది. అదే స్క్రీన్ పై వ్యసనాన్ని పెంచుతుంది. ఇది చదువులపై, శ్రద్ధపై తీవ్రమైన దుష్ప్రభావాన్ని చూపుతోంది.

**□ స్క్రీన్ ప్రభావం శాస్త్రీయంగా**

ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం రోజుకు నాలుగైదు గంటల స్క్రీన్ టైమ్ ఉన్న విద్యార్థుల్లో ఏకాగ్రత స్థాయి 40 శాతం తగ్గిపోయిందట.
- మైక్రోసాఫ్ట్ నివేదికలో మనిషి అటెన్షన్ స్పాన్ ప్రస్తుతం కేవలం 8 సెకన్లుగా మారిందని స్పష్టం.
- ఎంఐటీ పరిశోధనల ప్రకారం మల్టీటాస్కింగ్ చేసే విద్యార్థులు ఎక్కువ పొరపాట్లు చేస్తారని తేలింది.
- చదువులో తక్షణ ఫలితం ఉండదు. స్క్రీన్ మాత్రం వెంటనే ఆనందాన్ని ఇస్తుంది. ఈ తేడా పిల్లల స్థిరత్వాన్ని అస్థిరం చేస్తోంది.

**ఏకాగ్రత సాధించడమెలా?**

**ఏకాగ్రత అనేది జన్మతః** వచ్చే లక్షణం కాదు. అది మెదడుకు శిక్షణ ఇచ్చి నేర్పించాల్సిన నైపుణ్యం. దీన్ని సాధించడానికే కొన్ని ప్రయోగాత్మక టెక్నిక్స్

**పొమోడోరో పద్ధతి:** 25 నిమిషాల ఫోకస్ 5 నిమిషాల విరామం. నాలుగు రౌండ్లు అనంతరం 15 నిమిషాల పెద్ద విరామం. (స్టాన్‌ఫోర్డ్ పరిశోధన ఆధారంగా)

**–ఒక్క పనికి ఒక్క సమయం:** మల్టీటాస్కింగ్ వల్ల ఫలితం శూన్యం.

**డిజిటల్ డిటాక్స్ జోన్:** చదివే సమయంలో ఫోన్‌ను ఏరోప్లేన్ మోడ్‌లో పెట్టడం. (UCLA అధ్యయన సూచన)

**ఆలోచనలు రాయడం:** చదువు మొదలుపెట్టే ముందు "ఇప్పుడేంటి నా మనసులో ఉంది?" అని రాయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుంది. (CBT టెక్నిక్)

–4–7–8 బ్రీతింగ్ టెక్నిక్: ధ్యానం, గర్భ శ్వాస ద్వారా మానసిక శాంతి, శ్రద్ధ పెరుగుతుంది. (హార్వర్డ్ విశ్లేషణ)

**ఒకే పరిసరాలు, ఒకే పాట:** చదువుకు ఒకే వాతావరణం ఉండటం వల్ల మెదడుకు సంకేతాలు స్పష్టంగా అందుతాయి. (క్లాసికల్ కండిషనింగ్)

**విజువల్ టెక్నిక్స్:** మైండ్ మ్యాప్స్, అక్రోనిమ్స్ ద్వారా మెదడు దృష్టిని నిలబెట్టుకోవచ్చు.

**తల్లిదండ్రులకు కొన్ని సూచనల**

- ఫోన్ శత్రువు కాదు, దాని వాడకమే కీలకం.
- "చదువుకో" అనే బలవంతం కంటే, "ఈ 25 నిమిషాలు కలిసి చదివేద్దాం" అనే ప్రోత్సాహం ఫలవంతం.
- మీరు ఫోన్ పక్కన పెట్టినప్పుడే పిల్లలు చదువుపై శ్రద్ధ పెడతారు. తల్లిదండ్రుల ప్రవర్తనే పిల్లల ప్రేరణ.
- బహుమతులు, శిక్షలకన్నా ఆచరణలోనే శ్రద్ధ పెంచే అలవాట్లు అవసరం.

నేటి డిజిటల్ యుగంలో పిల్లలు ఏకాగ్రత కోల్పోతున్నారనడం నిజమే. కానీ ఇది అర్హత లోపం కాదు. శిక్షణ లోపం మాత్రమే. చదువుపై ఫోకస్ పెంచాలంటే – పిల్లలకే కాదు, పెద్దలకూ మార్పు అవసరం.

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్



## అంబేద్కర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా తోట్ల శ్రీకాంత్



**మహేశ్వరం,ఆగస్టు 02 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. అంబేద్కర్ కాలనీలోని.. ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంలోనే... అంబేద్కర్ కాలనీలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి శుక్రవారం రోజున నూతన కమిటీ అధ్యక్షునిగా తోట్ల శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అలాగే ఉపాధ్యక్షులుగా.. దార నందు, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము అనిల్, కోశాధికారిగా నత్తి నరేందర్, కార్యవర్గ సభ్యులుగా.. దార సురేష్, డప్పు ప్రశాంత్, కావలి శివాజీ, ఈ యొక్క కమిటీ అంబేద్కర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.

## మోడీ చేతులమీదుగా రైతులకు 20వ విడత నిధుల బదిలీ



**మంచాల, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వారణాసిలో ప్రధాని నరేంద్ర మోడీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను రైతుల ఖాతాల్లో బదిలీ చేశారు. యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మంచాల మండల నాయకులు, రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి, వింజమూరి వెంకట్ రెడ్డి, నూకం రాజు ముదిరాజ్, మారగోని శ్రీశైలం, పాండాల జంగయ్య గౌడ్, చివిరాల పాండు, వేదిరే జగదీశ్వర్ రెడ్డి కలిసి వీక్షించారు.

## బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

**–నందిగామ జడ్పీ పాఠశాలలో చట్టంపై అవగాహన**






**నందిగామ, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బాల్య వివాహాలపై చట్టపరమైన అవగాహన కల్పించేందుకు నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సదస్సులో బాల్య వివాహాల చట్టవిరుద్ధత, ఫోక్సో చట్టం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. "వయస్సు నిండకముందే వివాహం చేయడం వల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయి. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు" అని జడ్జీలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇటీవల నందిగామలో 13 ఏళ్ల బాలికకు వివాహం జరిగిన ఘటనను గుర్తుచేస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అందరూ చట్టాన్ని గౌరవించాలని పిలుపునిచ్చారు.

## నాగలింగేశ్వర ఆలయ ఆవరణలో శ్రావణ వనభోజనాలు



**ఎలిగేడు, ఆగస్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):** శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఎలిగేడు మండలంలోని రేకల్దేవ్‌పల్లి (రాములపల్లి) గ్రామంలో ఉన్న నాగలింగేశ్వర ఆలయ ఆవరణలో ఆదివారం వనభోజనాలు నిర్వహించనున్నట్లు సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్ తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**



**దేవరకొండ,ఆగస్టు 02(నీలగిరి ఎక్స్ ప్రెస్):** హైదరాబాద్ గాంధీ భవన్ లో శనివారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమంని,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

## చెరువుల పరిరక్షణపై రైతు కమిషన్

**-మంత్రి ఉత్తమ్ భేటీ**
**-సమగ్ర పాలసీ అవసరం: కోదండరెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలోని చెరువులు, కుంటల పరిరక్షణ, గ్రౌండ్ వాటర్ స్థాయిల పెంపు వంటి కీలక అంశాలపై రైతు కమిషన్ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ గతంలో చేపట్టిన కార్యక్రమాలను మంత్రికి వివరించింది. మైనర్ ఇరిగేషన్ కింద ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణకు నీటి నిర్వహణ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీటి సంఘాలు పనిచేసిన విషయాన్ని గుర్తుచేసింది. గ్రామీణ స్థాయిలో రైతులు సంఘటితమై చెరువులను కాపాడుకునే పరిస్థితులు ఉన్నప్పటికీ, గత పదేళ్లలో అనేక చెరువులు, కుంటలు అన్యాక్రాంతమయ్యాయని వివరించింది. కొన్ని ప్రాంతాల్లో కబ్జాదారులు లే ఔట్లు వేసి ఆక్రమణలు జరిపినట్లు, వాటర్ బాడీస్‌కు వచ్చే క్యాచ్‌మెంట్ ఏరియాల్లో కాల్వలు దెబ్బతినడం, మాయమవడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయని కమిషన్ తెలిపింది. ఈ పరిణామాల వల్ల చెరువులు కుచించుకుపోయాయని, భూగర్భ జలాల స్థాయిలు తీవ్రంగా పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర పాలసీ అవసరమని రైతు కమిషన్ అభిప్రాయపడింది. నిపుణులతో కలిసి ఆ పాలసీని రూపొందించనున్నట్లు వెల్లడించింది. త్వరలో పాలసీపై ప్రసెంటేషన్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపింది. ఆ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకావాలని కమిషన్ కోరింది. కమిషన్ ఆహ్వానానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి





## ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్.

**దేవరకొండ,ఆగష్టు 02(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శనివారం దేవరకొండకు చేరుకున్నారు .ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8158కోట్ల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం శాఖామంత్రి ఉన్నా గానీ విద్యాశాఖ మంత్రి లేని కాంగ్రెస్ క్యాబినెట్ రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని ఎన్నికల సందర్భంగా గోప్ప గోప్ప ప్రసంగాలు చేసిన ముఖ్యమంత్రికి, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు ఆగిపోవడానికి కంకణం కట్టుకొని గత బి ఆర్ ఎస్ మాదిరిగానే స్కాలర్షి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే గత ప్రభుత్వానికి పట్టిన గట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు ముఖ్యమంత్రి క్యాబినెట్లో మినిస్టర్ పోస్ట్ అడగట్లేదని విద్యార్థులకు రావాల్సిన హక్కులు మాత్రం అడుగుతున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను అధ్యయనం చేయడం కోసం చేస్తున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర అనంతరం ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను కూడగట్టి పాలక ప్రభుత్వం పైన సమరశీల పోరాటాలు నిర్వహించి విద్యార్థుల హక్కులను సాధిస్తామని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కలుగుతాయని విద్యార్థులతో పెట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ విధంగా ఉంటుందో గత చరిత్రలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని అన్నారు.రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసం విద్యార్థులు పై చదువులకు పోవాలంటే ప్రయివేటు కళాశాలలో ఫీజులు కట్టాలంటు ఫీజులు కడితేనే సర్టిపికేట్లు ఇస్తామని పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచనలు చేసి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్,బుడిగ వేంకటేష్, స్పందన,కోరే రమేష్,ముక్కు రవిందర్, రాకేష్ గణేష్,జగన్, నాయక్,వీరన్న,శివ,గంగా దర్, మణీత్.తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా గ్రీన్ ఇండియా... క్లీన్ ఇండియా... డ్రీమ్ ఇండియా అవగాహన సదస్సు





**ఆమనగల్లు, ఆగష్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పర్యావరణ పరిరక్షణ సమితి చెట్టు – అమ్మ ఆధ్వర్యంలో "గ్రీన్ ఇండియా, క్లీన్ ఇండియా, డ్రీమ్ ఇండియా" ప్రాజెక్ట్‌కు సంబంధించిన అవగాహన సదస్సు ఆమనగల్లు వివేక విద్యా భారతి స్కూల్‌లో ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపేలా ఈ కార్యక్రమం సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ యూత్ అవార్డు గ్రహీత జి. శివకుమార్ పర్యావరణ పరిరక్షణపై తన అనుభవాలను పంచుకుంటూ, సమాజం పట్ల



యువతకు ఉండాల్సిన బాధ్యతను వివరించారు. విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ వనరులపై అవగాహన కల్పిస్తూ, మై భారత్ మరియు మై గవ్ వంటి వెబ్‌సైట్ల ఉపయోగాన్ని వివరించారు. "ఈ వనరులు యువత మేధశక్తిని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయి" అని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మహమూద్, కరస్పాండెంట్ శ్రీను, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు కండె వెంకట్, బొజ్జ నిఖిల్, బాగే శ్రీకాంత్, దిలీప్, సామల సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని నిలువరించాలి

## సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, ఆగష్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ బిజెపి పాలనను నిలువరించేందుకు ప్రజాస్వామ్య శక్తులు ఏకతాటిపై రావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్తో కలిసి ఆవిష్కరించారు. ఈ మహాసభలు ఆగస్టు 19–22 మధ్య మేడ్చల్‌లో, జాతీయ మహాసభలు సెప్టెంబర్‌లో చండీగఢ్‌లో జరగనున్నాయి.వెంకటస్వామి మాట్లాడుతూ, "బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు పన్నుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో ఆలస్యం చేస్తోంది. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తూ, బిజెపిని ఎదుర్కొనే దిశగా మహాసభల్లో చర్చ జరుగుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పొనగంటి కేదారి, అందె స్వామి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో గ్రంథాలయానికి శంకుస్థాపన

## జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 19 లక్షల వ్యయంతో నిర్మాణం



**మంచిర్యాల, ఆగష్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.19 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. "ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వనరులు, మంచి వాతావరణం కల్పించడమే లక్ష్యం. ఈ గ్రంథాలయం విజ్ఞాన కేంద్రంగా మారుతుంది" అని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సృష్టి కేసు..మరో ఇద్దరు నిందితులను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్ ఆగష్టు 02 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్న సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసులు మరో ముగ్గురిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇప్పటి వరకు ఈ కేసులో 11 మందిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితులు డాక్టర్ నమ్రతను ఇప్పటికే కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న సంగతి తెలిసిందే. కాగా కేసు దర్యాప్తు దశలో ఉందని.. నిందితులందరినీ విచారిస్తున్నామని నార్త్‌జోన్ డీసీపీ తెలిపారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

## శాస్త్ర స్కూల్లో స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన విద్యార్థులు




**వెల్దండ,ఆగస్ట్ 2 ఆగష్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వెల్దండ మండల పరిధిలోని, కొత్తతండా శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అమ్మానాన్న తొలి స్నేహితుడు, గురువు మరియు చిన్నారి బాలబాలికలచే తల్లిదండ్రులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టించారు. విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యం శాలువతో ఘనంగా సన్మానించారు. విద్యార్థి విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వేరువేరుగా డ్యాన్స్ లు చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుబ్బ శంకరయ్య,డైరెక్టర్లు నరేష్, సాయిస్వరూప్, స్పర్జన్ బాబు ,ప్రిన్సిపాల్ రవితేజ, వైస్ ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు కళావతి, సంధ్యారాణి , తన్మయ్ , రేణుక , విజయలక్ష్మి , గాయత్రి , లావణ్య , పావని , జేస్నా, ప్రిన్సి,సెలిన్ , గీత సిద్ధార్థ , శ్యాంబాబు , మౌనిక , వామన్,తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ అటెండెన్స్.. ఇద్దరు గ్రామ కార్యదర్శులపై సస్పెన్షన్



**అచ్చంపేట, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట మండల కేంద్రంలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కఠిన చర్యలు తీసుకున్నారు. శనివారం ఆయన ఉత్తర్వులు జారీ చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేశారు. అంకిరావుపల్లి గ్రామానికి చెందిన బూడిద కల్పనను విధుల నుంచి తాత్కాలికంగా తొలగించారు. అలాగే అక్కారం పంచాయతీ కార్యదర్శి రత్లావత్ మక్తలాల్ జూలై నెలలో ఫేక్ అటెండెన్స్ నమోదు చేసినట్లు గుర్తించి, ఆయనను కూడా విధుల నుంచి తొలగించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజాసేవలో నిబద్ధత, పారదర్శకత, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. పంచాయతీ వ్యవస్థలో నిర్లక్ష్యానికి తావు లేదని స్పష్టం చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగేలా చర్యలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## అవయవ దానంపై అవగాహన

### ఎస్ఆర్ఆర్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ సదస్సు



**కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్ఆర్ డిగ్రీ & పీజీ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ తాళ్ళపల్లి రాజయ్య అధ్యక్షత వహించారు.ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, 2008 నుంచి 1511 నేత్రదానాలు, 151 శరీరదానాలు, 90 అవయవదానాలు జరిగాయని, 1600 అవగాహన సదస్సుల ద్వారా 50,000 మందికి పైగా దానానికి ముందుకు వచ్చారని తెలిపారు. కరపత్రాలను తాళ్ళపల్లి రాజయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, వెంకటేశ్వర్లు, వాసుదేవ్ కుమార్ పాల్గొన్నారు.వైద్య సేవలకు తోడ్పడుతున్న ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపిన తాళ్ళపల్లి రాజయ్య, కాలేజీకి ధన్యవాదాలు తెలిపిన తాడూరి కరుణాకర్.

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిధుల గోల్‌మాల్

## మాజీ మేయర్ సంచలన ఆరోపణలు



**కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి, అక్రమాల కేంద్రంగా మారిందని మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగర అభివృద్ధి పేరుతో ప్రజల నుంచి వసూలు చేసిన నిధులను ప్రభుత్వ ఖాతాల్లోకి మళ్లించడం, అనుమతుల కోసం అధికారుల దందా, టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై ఘాటుగా స్పందించారు. ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) నిధుల దుర్వినియోగంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా దాదాపు 39 వేల మంది దరఖాస్తు చేసుకోగా, 24 వేల మందికి ఫీజు చెల్లించాలని నోటీసులు పంపించారని తెలిపారు. అయితే, ఫీజులు చెల్లించిన 8 వేల దరఖాస్తుల్లో కేవలం 4 వేల మందికే ప్రొసీడింగ్ పత్రాలు జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు చెల్లించిన రూ.40 కోట్ల 69 లక్షల నిధులు మున్సిపల్ కార్పొరేషన్ ఖాతాలో జమ కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలోకి మళ్లించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. నగర ప్రజలు రాత్రి పగలు కష్టపడి సంపాదించిన డబ్బును అభివృద్ధి కోసం చెల్లిస్తే, అది నగరానికి కాకుండా హైదరాబాద్‌కు తరలించడం దారుణమని విమర్శించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌ను పలుమార్లు కలిసి ఫిర్యాదులు చేసినా, కేసులు పెట్టినా స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల డబ్బును అనుమతి లేకుండా తరలించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని, అనుమతుల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టడం దారుణమని మండిపడ్డారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అనుమతుల కోసం రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూళ్లు జరుగుతున్నా, ఎవరూ నోరు మెదపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చట్టంలో ఇరిగేషన్ అనుమతుల గురించి ఎక్కడా ప్రస్తావన లేదని, ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు అధికారుల కుట్రగా అభివర్ణించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు "కలెక్షన్ కింగ్స్"గా మారారని, కార్యాలయాల్లో అందుబాటులో లేకుండా హోటళ్లలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. "షార్ట్‌ఫాల్" అనుమతుల పేరుతో కూడా వసూళ్లు జరుగుతున్నాయని, ప్రతి చిన్న పనికి అవినీతి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇంత భారీ కుంభకోణం జరుగుతున్నా, జిల్లాలోని ఐఏఎస్ అధికారులు మౌనంగా ఉండటం బాధాకరమని, ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం లేకుండా పోతుందని అన్నారు. వర్షాకాలంలో పురాతన ఇండ్లను కూలగొడతామని నోటీసులు ఇచ్చి, ప్రజలతో బేరాలు మాట్లాడుతున్నారని, అవినీతికి కొత్త రూపం తీసుకొచ్చారని ఆరోపించారు. స్వయంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సంతకాలతో ఇచ్చిన నోటీసులపై కూడా అధికారులు ప్రజలతో అవినీతి బేరాలకు పాల్పడుతున్నారని వాపోయారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అక్రమాలపై ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని, రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. నగర అభివృద్ధి కోసం ప్రజలు చెల్లించిన ఎల్ఆర్ఎస్ నిధులు కేవలం నగరపాలక సంస్థ అభివృద్ధికే వినియోగించాలనీ, నగరంలో జరుగుతున్న అవినీతిపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన సత్కారం



**మేడ్చల్,ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మేడ్చల్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ కి ఘన సత్కారం జరిగింది. జవహర్ నగర్‌లోని కిసర మండల మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేల్పుల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పదవాధికారులు కర్రీ వెంకటేశ్వర్లు పటేల్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్, ఆకుల సత్యనారాయణ పటేల్, బాశెట్టి నర్సింగరావు పటేల్ తదితరులు పాల్గొని పర్వత సతీష్ కుమార్ పటేల్ కి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం మున్నూరు కాపు సంఘం ఐక్యతను, అభివృద్ధి పట్ల నిబద్ధతను ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు.

## మంత్రుల పర్యటన అడ్డుకుంటాం: సుంకే రవిశంకర్



**కరీంనగర్, ఆగస్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉత్తర తెలంగాణను ఎడారి ప్రాంతంగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను సాగునీటి కోసం తిప్పలు పెడుతోందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరద నీరు సముద్రంలో కలుస్తున్నా, ఎత్తిపోతల ద్వారా నిల్వ చేయకపోవడం వల్ల చొప్పదండి రైతులు పంటలు కోల్పోతున్నారని తెలిపారు. "నీటిని విడుదల చేసిన తర్వాతే మంత్రులు జిల్లాకు రావాలి. లేకపోతే రైతులతో కలిసి పర్యటనను అడ్డుకుంటాం" అని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఈ సమావేశంలో పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో ఫారెస్ట్ డే ఉత్సాహం




**కరీంనగర్, ఆగస్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాలలో "ఫారెస్ట్ డే" వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అడవుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. వృక్షాల గేయాలు, నాటికలు, వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణాన్ని వృక్షాల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నోటీసులతో ప్రజలను భయబ్రాంతులకు గురి చేయొద్దు: ఎ.వి. రమణ



**కరీంనగర్, ఆగస్టు 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సప్తగిరి కాలనీ, హస్నాపూర్ కాలనీల్లో నివాసితులకు ఇరిగేషన్ శాఖ నోటీసులు జారీ చేయడంపై మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ అభ్యంతరం వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా స్థిర నివాసంగా ఉన్న ప్రజలు చట్టబద్ధంగా స్థలాలు కొనుగోలు చేసి, పన్నులు చెల్లిస్తున్నారని ఈఈకి వినతిపత్రం అందజేశారు. జాతీయ డాం సేఫ్టీ యాక్ట్ 2021 పేరిట ప్రజలను వేదించడం ఆపాలని కోరారు. ఈ సందర్భంగా యువ నాయకులు సంగ రజనీకాంత్, పెంట నరేందర్ తదితరులు ఆయనతో ఉన్నారు.

## రేగొండ కేజీబీవీ పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**భూపాలపల్లి, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రేగొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విద్యార్థులతో ముచ్చటించారు. భోజనం, వసతి, బోధన ప్రమాణాలపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని, గత ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరతలపై స్పందించిన ఎమ్మెల్యే, తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గూటిజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞాన్ రావు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## మాధవానిపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం: హరి నారాయణ గౌడ్



**అమ్రాబాద్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల పరిధిలోని మాధవానిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు గృహాల కలను సాకారం చేయాలన్నదే లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ తెలిపారు. ఈ పథకం అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సిబిఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ అనురాధ సహకారం అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలనలో ప్రతి ఒక్కరిని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, అదే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నామని మండల నాయకులు తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో ఎంపీడీవో లింగయ్య, గ్రామ కార్యదర్శి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంద మల్లికార్జున్, కంచి రామయ్య, సంతోష్, మండలి శివ, కైరాత్, మనోహర్, కృష్ణయ్య, శేఖర్, నంద, మహేష్, అజీమ్, నంది రాజు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షునికి ఘన సన్మానం



**కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన ఉపాధ్యక్షుడిగా నియమితులైన కనకం అమర్ బాబు పటేల్‌ను మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం ఘనంగా సన్మానించింది. సంఘ అధ్యక్షుడు ముప్పిడి సునీల్ పటేల్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు దిండిగాల రమేష్ పటేల్, గౌరవ సలహాదారులు జొన్నగడ్డల అశోక్ కుమార్ పటేల్, గుర్రాల వెంకటరమణ పటేల్, బిల్డింగ్ నిర్మాణ బాధ్యులు పల్లె రాంచంద్రం పటేల్, కోశాధికారి ఎన్నం దేవేందర్ పటేల్, దామర కొండ సంతోష్ పటేల్ పాల్గొన్నారు. సంఘ ఐక్యతకు పాటుపడాలని ఆకాంక్షిస్తూ అమర్ పటేల్‌కు అభినందనలు తెలిపారు.

## హనుమకొండలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం



**హనుమకొండ, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి వృద్ధులతో ముచ్చటించిన ఆయన, తలసీమియా బాధిత పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేకు రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్య సేవలు, వినోద కార్యక్రమాలు, ఆటల సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 37 డే కేర్ సెంటర్లలో హనుమకొండ కేంద్రంగా మొదటి సెంటర్ ప్రారంభమవడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలకు మరింత తోడ్పాటు అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ కేంద్రాన్ని సందర్శించేలా ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

# మారు మూల విద్యుత్ కాంతులే కాంగ్రెస్ లక్ష్యం

**-రూ, 2.2 కోట్ల 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన -బట్టి**
**-రైతులకు సాగు నీరు నాణ్యమైన విద్యుత్ అందించమే ప్రభుత్వ లక్ష్యం -జూపల్లి**



**చిన్నంబావి ఆగష్టు 2( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ )** కొల్లాపూర్ నియోజకవర్గం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెలుటూరు గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అబ్కారి పర్యాటక సాంస్కృతిక జూపల్లి కృష్ణా రావు లు పర్యటించారు. ఈ సందర్బంగా వనపర్తి జిల్లా సూపరిండెంట్ అఫ్ పోలీస్ రావుల గిరిదర్ కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ రావు లు పచ్చని పూల మ్రొక్కను మంత్రులకు అందించి ఆహ్వానించారు మంత్రుల పర్యటన లో భాగంగా వెలుటూర్ గ్రామం లో రూ 2.2 వ్యయంతో నిర్మింప బడిన 33/11విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు అదే విదంగా పానగల్ మండలం లో నూతనంగా నిర్మించనున్న 132/33 రూ, 49.86 కోట్లవిలువ గల విద్యుత్ ఉపకేంద్రానికి జమ్మాపూర్ గ్రామంలో33/11కేవీ ఉపకేంద్రం రూ 2.02 కోట్ల తో నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రాలకు శంకస్థాపనలు నిర్వహించడం జరిగింది మంత్రులు ఇరువురు మాట్లాడుతూ మారు మూల ప్రాంతాలు అయిన కృష్ణా నది తీర ప్రాంత ప్రజలు విద్యుత్ కొరత కు గురి అవకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం అన్నారు వెలుటూర్ విద్యుత్ ఉపకేంద్రం ద్వారా 3పీడర్ల తో పాటు 950 బోరు బావులు 600 డోమెస్టిక్ కనెక్షన్ లు ఇవ్వడానికి ఆస్కార పడుతుందన్నారు మూడు పీడర్ల క్రింద 6 గ్రామాలు వెళుటూరు చిన్నమ్మారుర్ అయ్యవారిపల్లి కాలూరు వెంకటాంపల్లి సోలిపూర్ లకు మూడు పేజ్ ల నాణ్యమైన విద్యుత్ సరఫరా అవనుందన్నారు పానగల్ మండలం లో 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయినా తర్వాత ప్రారంబింప జేస్తే అక్కడి నుండి క్రొత్త గా మరో (15)33/11 సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుసంధానం చేయవచన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు అధికంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో మరిన్ని క్రొత్త పతకాలను అమలు పరిచి అంచలు అంచ లుగా ముందుకు దూసుకు పోతుందన్నారు చివరి ఆయకట్టు రైతాంగం ప్రజలు సాగు నీరు కొరకు ఇబ్బందులు ఎదుర్కోకుండా సింగోటం రిజర్వాయర్ నుండి గోపాల్ దీన్నే రిజర్వాయర్ లింక్ కెనాల్ పనులు పూర్తి కాగానే సాగు నీరు పుష్కళంగా లభిస్తుందన్నారు రైతంగాన్ని అభివృద్ధి చేసి రైతు ను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమం లొ శాసనసభ్యులు వనపర్తి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ రాజేష్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు డా, మల్లు రవి డి సి సి బి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి కొప్పునూరు సింగల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహ రెడ్డి నాయకులు పి రామచంద్ర రెడ్డి కృష్ణ ప్రసాద్ యాదవ్ బీచిపల్లి యాదవ్ సాగర్ రావు జూపల్లి అరుణ్ రావు చంద్ర శేఖర్ యాదవ్ గంగారి శ్రీనివాస్ జగదీశ్ ధర్మ తేజ రాజేంద్ర ప్రసాద్ సురేందర్ సింగ్ నాగరాజు తిరుమల రెడ్డి రాజ్ కుమార్ ఓమేష్ నాగేంద్రం నారాయణ వెంకటేష్ చిదంబర్ రెడ్డి మహాదేవ్ గౌడ్ వడ్డే మాను బిచ్చన్న తదితరులు అదే విదంగా ప్రభుత్వ అధికారులు కలెక్టర్ రెవిన్యూ బాద్యులు సుబ్రహ్మణ్యం ఎల్ ఎస్ ఇ యు బాలస్వామి గ్రంధాలయం చైర్మన్ గవర్ధన సాగర్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం





**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**వెల్గటూర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ గారితో కలిసి హాజరయ్యారు. మండలానికి మంజూరైన 883 కొత్త రేషన్ కార్డులు, ఎండపెల్లి మండలానికి మంజూరైన 686 తెల్ల రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 37 లక్షల రూపాయల విలువ గల 37 కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, అలాగే 15 లక్షల 25 వేల 500 రూపాయల విలువ గల 50 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించి, ఆరు నెలలు నిండిన అంగన్వాడీ పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు మంజూరు చేస్తోందని తెలిపారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, మీసేవా కేంద్రాల్లో లేదా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయంలో ఎదురుచూస్తున్న కొత్త కార్డుల కల ఈ రోజు నెరవేరిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల పేర్ల జోడింపు ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు. వెల్గటూర్ మండలం స్తంభంపెల్లికి చెందిన దివ్యాంగుడు కొమురయ్యకు పూర్తి స్థాయిలో ఒక కాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి జిల్లా అధికారులతో చర్చించి స్కూటీ మంజూరు చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి గారు జిల్లా కలెక్టర్ గారితో కలిసి కొమురయ్యకు స్కూటీ అందజేశారు. తన సమస్యను పరిష్కరించి వెంటనే స్కూటీ అందజేసిన మంత్రి గారికి కొమురయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రారాజుగా చేయడమే మోదీ లక్ష్యం

## బండి సంజయ్

**చొప్పదండి, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** చొప్పదండిలో జరిగిన కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమాల్లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం కోసం రూ.71 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్‌దేనని తెలిపారు. ఎరువుల సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లు, కనీస మద్దతు ధర కోసం రూ.16 లక్షల 35 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా



దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లకు పైగా నిధులు జమ చేసినట్లు తెలిపారు. తెలంగాణలో 30 లక్షల మందికి పైగా రైతులకు ఇప్పటి వరకు రూ.13 వేల కోట్లకు పైగా నిధులు అందినట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 1.81 లక్షల మంది రైతులకు రూ.36.26 కోట్ల నిధులు, చొప్పదండిలో 4,612 మందికి రూ.92 లక్షల 24 వేల రూపాయలు జమ చేసినట్లు వివరించారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్, విద్యార్థులు అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీలు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

# ఇంటింటికి సంజయన్న రాఖీ

**కేంద్ర మంత్రి చేతులమీదుగా పోస్టర్ విడుదల**



**కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం కరీంనగర్‌లో విడుదల చేశారు. రాఖీ పండుగ అనుబంధాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని మంత్రి బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. రాఖీలతో పాటు మహాశక్తి ఆలయంలో అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పసుపు కుంకుమను పంపిణీ చేశారు. ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ, గత మూడేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కలకాలం నిలిచిపోయే అనుబంధాన్ని గుర్తుచేసే విధంగా ప్రతి ఇంటికి రాఖీ అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి, బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు మద్దతు

**కరీంనగర్‌లో బీసీ సంఘం నేత హరిప్రసాద్ మీడియా సమావేశం**



**కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేవరకు విశ్రమించేది లేదని బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ స్పష్టం చేశారు. ఇందిరా పార్క్‌లో ఎమ్మెల్సీ కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు కరీంనగర్ బీసీ కులాలు మద్దతు ప్రకటించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ, "బీసీల పట్ల అన్యాయం చేసిన కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలే. మండల్ కమిషన్ నివేదికను అణచివేసిన చరిత్రను మర్చిపోలేం. రిజర్వేషన్ల సాధనకు కవితక్క పోరాటం హర్షణీయం" అని అన్నారు. ఈ సందర్భంగా యుపిఎఫ్ కో కన్వీనర్ కుమారస్వామి మాట్లాడుతూ, కవిత గారు ఆగస్టు 4-6 మధ్య 72 గంటల దీక్ష చేపట్టనున్నారని, కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఇది కీలకమని తెలిపారు. కార్యక్రమంలో కనకయ్య, శ్రీనివాస్, కలర్ సత్తన్న, పర్శరం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో గోవా పోస్టర్ ఆవిష్కరణ



**కమాన్‌పూర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గోవా రాష్ట్రంలో ఆగస్టు 7న జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ "ఛలో గోవా" పోస్టర్‌ను మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తోట రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న శీనన్న నాయకత్వంలో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమం విస్తరిస్తోందన్నారు. బీపీ మండల్ డే సందర్భంగా గోవాలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాటికొండ శంకర్, కొట్టె భూమయ్య, మచ్చగిరి రాము, గుర్రం లక్ష్మీమల్లు, బొమ్మగాని అనిల్, కమ్మగోని మల్లయ్య, పోల్దాసరి సాయికుమార్, మట్ట నర్సయ్య, కాస రవి, రాంచందర్, మానుక ఓదెలు, సుంచు శ్రీను, అనవేన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో 144 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ



**వేములవాడ, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పట్టణంలోని ఏస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో 144 మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, గత ప్రభుత్వ హయంలో నిరుపయోగంగా ఉన్న ఇండ్లను ఇప్పుడు పేదలకు కేటాయిస్తున్నామని తెలిపారు. బస్ డిపో పక్కన ?7.63 కోట్లతో నిర్మిస్తున్న జిం2 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 144 మందికి పంపిణీ జరుగుతుందని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ?150 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, ఉచిత ఆర్టీసీ ప్రయాణాలు, ?500కి గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, రేషన్, రుణమాఫీ వంటి పథకాలతో ప్రజలు లబ్ధి పొందుతున్నారని వివరించారు.పట్టణంలో ఇంకా 2వేల మందికి ఇళ్లు అవసరమని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అందరికీ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతానని, సమస్యలు చెప్పాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భూపాలపల్లి ఆసుపత్రిలో సీటీ స్కాన్ మిషన్ పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు. ఆసుపత్రిలో రూ.3.10 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఆధునిక సీటీ స్కాన్ మిషన్ పనులను పరిశీలించారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఈ పరికరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి రోగులను పరామర్శించిన ఆయన, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య రంగ అభివృద్ధిపై ప్రభుత్వ చర్యలను వివరించారు. మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన సదుపాయాల కల్పనపై వైద్య సిబ్బందితో చర్చించారు. రాబోయే రోజుల్లో ఆసుపత్రిని 300 పడకల సామర్థ్యానికి విస్తరించనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయంలో వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు

-బండి సంజయ్




**చొప్పదండి, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చొప్పదండిలో జరిగిన కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలకు స్థానం లేదని స్పష్టం చేశారు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలన్నది పార్టీ నాయకత్వం నిర్ణయిస్తుందని, పదవుల కోసం పాకులాడే సంస్కృతి బీజేపీలో లేదన్నారు. పార్టీ ఆదేశాలను శిరసావహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. తనను మంత్రి పదవి నుంచి విముక్తి చేయాలన్న వార్తలపై స్పందిస్తూ, తప్పుడు ప్రచారాలకు తావివ్వొద్దని మీడియాను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బీజేపీతో పోల్చడం సరికాదని, బీజేపీలో సమష్టి నిర్ణయాలే ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కమిట్‌మెంట్ కలిగిన నాయకుడిగా పార్టీ ఆదేశాలను పాటిస్తూ పనిచేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యకు నాంది



**వేములవాడ, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వేములవాడలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో అన్ అకాడమీ ఆన్లైన్ తరగతులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో విద్యాశాఖను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఐఐటీ, నీట్, జేఈఈ శిక్షణ తరగతులు అందుబాటులోకి రావడం ద్వారా బడుగు వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశముందని తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

# కరీంనగర్‌లో బహిరంగ మద్యం సేవపై నిషేధం కొనసాగింపు

**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. మద్యం సేవించి వీధుల్లో అసభ్యంగా ప్రవర్తిస్తున్న మద్యంప్రియుల ఆగడాలపై పలు ఫిర్యాదులు రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలు ఉల్లంఘించిన వారిపై IPC 188, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, ఫసలీ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, డీజే సౌండ్ వినియోగంపై



కూడా నిషేధాన్ని ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మైక్ సెట్ల వినియోగానికి సంబంధిత ఏసీపీ అనుమతి తప్పనిసరని తెలిపారు.భద్రతా కారణాల దృష్ట్యా డ్రోన్లు, పారాగ్లైడర్లు, మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్‌ల వినియోగంపై కూడా నిషేధం విధించినట్లు కమిషనర్ తెలిపారు. వివాహాది శుభకార్యాల్లో వీటి వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉగ్రవాదులు, అసాంఘిక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశాలు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వినియోగించదలచిన వారు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించకూడదని, సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరని కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అంతర్గాంలో ఎత్తిపోతల పథకానికి ముహూర్తం



**అంతర్గాం, ఆగస్ట్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్గాం మండల కేంద్రంలో మురుమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్. ఆగస్టు 3న రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా జరిగే సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పక్కా బందోబస్తుతో ఏర్పాట్లు జరగాలంటూ అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం





- మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ పాలన లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. మంథని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నెలకు సగటున 1200 విలువైన సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో రేషన్ ద్వారా సరఫరా చేసిన దొడ్డు బియ్యం రీసైక్లింగ్‌కు గురై అక్రమార్కులే లబ్ధి పొందారని, ప్రస్తుతం సరఫరా చేస్తున్న సన్న బియ్యం పేదలకు నిజమైన మేలు చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధికి ప్రత్యేక పారిశ్రామిక పార్క్‌ను మంథని సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీ-హబ్ ఉపకేంద్రాన్ని పెద్దపల్లి జిల్లాలో స్థాపించి, మహిళలకు వ్యాపార నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి దశలో 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు కేటాయించి ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. రైతుల కోసం ఒక్క సంవత్సరంలో ?21 వేల కోట్ల రుణమాఫీ, 9 వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల, ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు, 60 వేల నిరుద్యోగులకు నియామక పత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాల్లో డైట్ చార్జీల పెంపు వంటి చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, రేషన్ కార్డుల ద్వారా జిల్లాలో 25 వేల మందికి లబ్ధి కలుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి వివిధ మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కులు, బీమా చెక్కులు, బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులు పంపిణీ చేశారు. మంథని పట్టణంలో 6.70 కోట్లతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, కల్వచర్ల గ్రామంలో 2.60 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డు, 20.50 కోట్లతో నిర్మించనున్న 410 ఇందిరమ్మ ఇండ్ల పైలాన్, పాఠశాల హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు.

# ఆలయ నిర్మాణం కోసం మా వంతు సహకారం అందిస్తాము

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి ఆగస్టు 2
బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో ఆలయ పునర్నిర్మాణం పనులను పరిశీలించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్



డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆలయ నిర్మాణం తనవంతుగా సహకారం అందిస్తానని అలాగే గతములో తన నిధులతో 11 లక్షల వేచించి దేవాలయంలో బోర్ వేయడంతో పాటు షెడ్ అనగా కళ్యాణ మండపం పేదలకు ఉపయోగపడుతుందని దాని ద్వారా దేవాలయానికి నిధులు సమకూర్చాలని ఆలోచించి ఎమ్మెల్యే షెడ్డు ఏర్పాటు చేశారు.

# కరీంనగర్‌లో ప్రైవేట్ హాస్పిటల్స్‌పై వైద్య శాఖ తనిఖీలు

**కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ నేతృత్వంలో టీం సభ్యులు కరీంనగర్ పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, కేస్ రికార్డులు, డాక్యుమెంట్లు తదితర అంశాలను పరిశీలించారు. గైనకాలజీ, ఇతర స్పెషలిస్టుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రాలను వెరిఫై చేశారు. డెలివరీల సమయంలో తల్లిపాల ప్రాధాన్యతపై సరైన అవగాహన కల్పిస్తున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పట్టణ ఆరోగ్య



కేంద్రాన్ని సందర్శించి, అటెండెన్స్, అవుట్ పేషెంట్, రక్తపోటు, షుగర్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఫీవర్ సర్వే యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, జ్వరపీడితులను గుర్తించి వెంటనే చికిత్స అందించాలని ఆదేశించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సవరన్ వీధిలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వెంకటరమణ, సిడిపిఓ సబితతో కలిసి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ సనజవేరియా, డాక్టర్ సాయి ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్ లాంగ్వేజీ ద్వారా దివ్యాంగుల సమస్యల పరిష్కారం

**– కలెక్టర్ పమేలా**



**కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దివ్యాంగుల భావాలను అర్థం చేసుకుని సమస్యలను పరిష్కరించేందుకు సైన్ లాంగ్వేజీ కీలకంగా మారుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రంలో "బేసిక్ ఇండియన్ సైన్ లాంగ్వేజీ" శిక్షణ ముగింపు కార్యక్రమానికి శనివారం ఆమె హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసిన అధికారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులకు సైన్ లాంగ్వేజీ శిక్షణ ఇవ్వడం ద్వారా దివ్యాంగుల సమస్యలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. 7 రోజులపాటు సాగిన శిక్షణలో సైన్ లాంగ్వేజీ బేసిక్స్ నేర్చుకున్నారని, తదుపరి అన్ని పాఠశాలలు, భవిత కేంద్రాల సిబ్బంది, ఆరోగ్యశాఖ అధికారులకు కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు, ప్రయోజనాలు వారికి చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు A. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, శిక్షణ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో నాఖాబందీ

**పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు**



కరీంనగర్, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నగర శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ చర్యల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మెరుపు నాఖాబందీ నిర్వహించారు. నగరంలోని 20 ప్రధాన కూడళ్ల వద్ద సుమారు 150 మంది పోలీసులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్యాంపరింగ్ చేసిన నంబర్ ప్లేట్లు, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు ఈ చర్యలు కీలకమని పేర్కొన్నారు.

## తేజస్వి ఆరోపణలు అబద్ధం..

**-ఓటర్ల జాబితాలో ఆయన పేరు ఉంది**
**-ఎన్నికల సంఘం**




**న్యూఢిల్లీ-- ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా లో తన పేరు లేదని, తాను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలని ఆర్జేడీ అగ్రనేత తేజస్వియాదవ్ ప్రశ్నించడంపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. ఓటర్ల జాబితాలో తన పేరు లేదని తేజస్వి యాదవ్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధమని, జాబితాలో ఆయన పేరు ఉన్నదని తెలిపింది.ముసాయిదా ఓటర్ల జాబితాలో సీరియల్ నెంబర్ 416తో తేజస్వియాదవ్ ఓటు ఉన్నదని ఈసీ వెల్లడించింది. కాబట్టి ఓటర్ల జాబితాలో తన పేరు లేదని తేజస్వియాదవ్ చేస్తున్న ప్రచారమంతా శుద్ధ అబద్ధమని పేర్కొంది. కాగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఇటీవల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ల జాబితాను సవరించింది.అయితే ఈ సవరణపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఎన్నికల సంఘం అధికార బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నదని, ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో బీజేపీ వ్యతిరేక ఓట్లను జాబితా నుంచి తొలగించిందని ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా తేజస్వి యాదవ్ ముసాయిదా జాబితాలో తన పేరును కూడా తొలగించారని ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పారు. అయితే ఆయన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది.

## పాకిస్థాన్‌లో పట్టాలు తప్పిన రైలు..

**29 మంది ప్రయాణికులకు గాయాలు**



**లాహోర్ - ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాకిస్థాన్‌లో రైలు పట్టాలు తప్పిన ఘటనలో 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. లాహోర్ సమీపంలో ఇస్లామాబాద్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. ముగ్గురు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. లాహోర్ నుంచి రావల్పిండి వెళ్తున్న రైలు కాలా షా కాకు వద్ద డిరేల్ అయినట్లు పాకిస్థాన్ రైల్వేశాఖ తెలిపింది. లాహోర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది.రైలుకు చెందిన పది బోగీలు పట్టాలు తప్పాయి. రెస్క్యూ బృందాలు తక్షణమే స్పందించాయి. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తరలించారు. డిరేల్ అయిన బోగీల్లో చిక్కుకున్నవారిని తొలగించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం పట్ల దర్యాప్తు చేయాలని రైల్వే శాఖ మంత్రి మొహమ్మద్ హనిఫ్ అబ్బాస్ ఆదేశించారు. ఏడు రోజుల్లోనే రిపోర్టు ఇవ్వాలన్నారు.

# హైదరాబాద్ లో పుట్టగొడుగుల్లా హాస్టళ్లు

(మొదటి తరువాయి)

అదే ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు అనుబంధంగా ఏర్పాటవుతున్న హాస్టళ్లలో పర్యవేక్షణ బాధ్యతలు అటు విద్యాశాఖకుగానీ, ఇంటర్మీడియట్ అధికారులకుగాని లేవు. దీంతో అరకొర సౌకర్యాల మధ్య విద్యార్థులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు నెలకొన్నాయి.

**- ఫ ధనార్జనే ధ్యేయం....**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం నడుస్తున్న హాస్టళ్లలో నిర్వాహకులు కేవలం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. హాస్టళ్ల పేరిట వేలకు వేలు ఫీజులు దోచుకుంటున్నా అడిగేవారు లేరు. అడ్మిషన్ల సమయంలో చెప్పిన విధంగా ఎక్కడా కూడా మెనూ, ఇతర సౌకర్యాలు కల్పించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎక్కడ చూసినా దాదాపుగా అనుబంధ హాస్టళ్లు ఏర్పాటు అవుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాస్టల్ ఉంటేనే ఆయా విద్యాలయాల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నారు. ఇంటిపట్టున ఉంటే చదువుపై ఆసక్తి ఉండదనే ఉద్దేశంతో హాస్టళ్లు ఉన్న స్కూళ్లు, కాలేజీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫీజుల విషయం ఆలోచించకుండా తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నా రు. అయితే పోషకుల అవసరాన్ని అవకాశంగా మలుచుకుంటున్న హాస్టళ్ల నిర్వాహకులు వారి నుంచి అందినకాడికి దండుకుంటున్నారు. అకాడమిక్ ఫీజులతో పోలిస్తే స్కూళ్లు, కాలేజీల్లో ఉన్న హాస్టళ్ల నిర్వహణ ద్వారానే యజమానులకు భారీ సంపాదన ఉంటుందన్న ప్రచారమూ ఉంది.

**- నిబంధనలు ఇలా...**

ప్రైవేటు హాస్టల్ ప్రారంభించేవారు విధిగా సంబంధిత స్థానికసంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొందాలనే నిబంధన ఉంది. మున్సిపాలిటీల పరిధిలో ఉన్న హాస్టళ్లకు మున్సిపల్ అధికారులు, గ్రామీణ ప్రాంతాల్లో అయితే పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు అనుమతి పత్రాలు జారీ చేయాల్సి ఉంటుంది. స్థానిక సంస్థలు జారీ చేసే అనుమతులు ఉంటేనే హాస్టళ్లు నిర్వహించాలనే నిబంధన ఉంది. హాస్టళ్లలో శానిటేషన్, వెంటిలేషన్, తాగునీరు, టాయ్‌లెట్ల పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించే అధికారం కూడా స్థానికసంస్థల అధికారులకు ఉంటుంది. విద్యాసంస్థలు ప్రారంభించే ముందు ఆయా స్థానిక సంస్థల.. అధికారుల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (సౌండ్‌నెస్ సర్టిఫికేట్) పొందాల్సి ఉంటుంది. దాంతోపాటు అగ్నిమాపకశాఖ అనుమతులు కూడా తీసుకోవాలి. అవే నిబంధనలు




హాస్టళ్లకు కూడా వర్తిస్థాయి. అయితే ఆ ఎన్‌వోసీలు కేవలం విద్యాసంస్థల పర్మిషన్ సమయంలో తయారు చేస్తున్న ఫైళ్లకు మాత్రమే పరిమితం అవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీలు జారీచేస్తున్న సంబంధిత అధికారులు ఆ తరువాత పర్యవేక్షణ జరపకపోవడంతో హాస్టళ్ల నిర్వహణ ఇష్టారీతిన సాగుతోంది. ప్రైవేటు పాఠశాలలు, కళాశాల్లో ఉన్న హాస్టళ్లలో తనిఖీలు చేసేవారు లేకపోవడంతో అక్కడ ఎన్నెన్ని సంఘటనలు జరుగుతాయో ఊహకందని విషయం.




**- రక్షణ చర్యలు కరువు..?**

ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న హాస్టళ్లలో కనీస రక్షణ చర్యలు పాటించడంలేదు. ఇరుకు గదుల్లో విద్యార్థులను కుక్కుతున్నా పట్టించుకునేవారు లేరు. ఒక్కో గదిలో కనీసం పదిమంది వరకు విద్యార్థులకు వసతి




కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. బాత్రూంల వద్ద తెల్లవారుజాము నుంచే విద్యార్థులు క్యూలు కట్టాల్సిన పరిస్థితి. ఇక మెనూ అమలు దేవుడెరుగు. హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల గోడు వినే ఓపికా, సమయం తల్లిదండ్రులకు లేకపోగా, ధనార్జనే ధ్యేయంగా వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్న యాజమాన్యాలకు వారి బాగోగులే అవసరం లేకుండా పోయాయి. మూడు నాలుగు అంతుస్తుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు కనీసం లిఫ్ట్ సౌకర్యం కూడా కల్పించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. అగ్నిప్రమాదాలు సంభవించిన పక్షంలో భవనం చుట్టూ ఫైరింజన్ తిరిగేలా ఏర్పాట్లు ఉండాలి. రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష నుంచి 5 లక్షల హాస్టళ్లు ఉండగా, ఎక్కడా ఆ వెసులుబాటు లేదు. దీంతో అనుకోని ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు భారీమూల్యం చెల్లించుకోకతప్పదు. చిన్నపిల్లల హాస్టళ్లఓ కిటికీలకు గ్రిల్స్ ఏర్పాటు చేయాలి మరి అనుమతులు లేని నిబంధనలు పాటించని హాస్టళ్ల పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి

## బిజినెస్

# మళ్లీ లక్ష దాటనున్న బంగారం ధర..



బంగారం ధరలకు రెక్కలొస్తున్నాయి. ప్రస్తుతం స్వల్పంగా తగ్గినా తులం ధర లక్ష రూపాయలకు చేరువలో ఉంది. శనివారం ఉదయం 6 గంటల సమయానికి తులంపై కేవలం పది రూపాయలు మేత్రమే తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది. అదే వెండి ధర మాత్రం భారీగా తగ్గింది. గత రెండు రోజులో పోల్చుకుంటే 3 వేల రూపాయల వరకు తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా 12,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. అయితే హైదరాబాద్, కేరళ, చెన్నైలలో లక్షా 22 వేల వరకు ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,640 రూపాయల వద్ద ఉంది.
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది.
విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది.
కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది.

## ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీకి ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా.. ఎంతంటే..!




అగ్రరాజ్యం అమెరికా కు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ కంపెనీ టెస్లా కు ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లా కంపెనీ పై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ లో లోపంవల్లే ఆ ప్రమాదం జరిగిందని తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో సుమారుగా రూ.1,996 కోట్లు) చెల్లించాలని టెస్లాను ఆదేశించింది.వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019 లో ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉండటంతో జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. దాంతో ఆ కారు అదుపు తప్పి పక్కనే పార్క్‌చేసి ఉన్న మరో కారును ఢీకొట్టింది. ఆపై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది.అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన కోర్టు.. ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లను టెస్లా కంపెనీ చెల్లించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రమాదానికి కారకుడైన కారు యజమాని మిగతా మొత్తం చెల్లించాలని స్పష్టంచేసింది.

# రెండు కొత్త ఐకాన్‌లను ఆవిష్కరించిన బీఎస్‌ఏ మోటార్‌సైకిల్స్




హైదరాబాద్
బ్రిటిష్ వారసత్వ బ్రాండ్ అయిన బీఎస్‌ఏ మోటార్‌సైకిల్స్ తన సరికొత్త బీఎస్‌ఏ స్క్రాంబ్లర్ 650, బీఎస్‌ఏ బాంటమ్ 350 లను ఆవిష్కరించింది. 1861 నాటి వారసత్వంలో పాతుకుపోయిన ఆవిష్కరణ, పనితీరు, శైలిని అందించడం ద్వారా ఆధునిక యుగానికి క్లాసిక్ మోటార్‌సైక్లింగ్‌ను తిరిగి ఊహిం చు కోవడాన్ని కొనసాగిస్తున్న బీఎస్‌ఏ ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.దశాబ్దాలుగా బీఎస్‌ఏ బ్రిటిష్ ఇంజనీరింగ్, హస్తకళానైపుణ్యం, రైడింగ్ పరిపూర్ణ ఆనందానికి పర్యాయపదంగా ఉంది. యుద్ధానంతర బ్రిటన్‌లో అసలు బాంటమ్ కీలక పాత్ర పోషించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతర తరాన్ని సమీకరించింది. యూకే యొక్క అన్ని కాలాలలో అత్యధికంగా అమ్ముడైన మోటార్‌సైకిల్‌గా మారిం ది. నేడు, బాంటమ్ 350 కొత్త రైడర్‌లకు అదే ప్రాప్యత స్ఫూర్తిని కలిగి ఉంది. అదే విధంగా స్క్రాంబ్లర్ 650ని ప్రవేశపెట్టడం అనేది బీఎస్‌ఏకు సంబంధించి ఒక సాహసోపేతమైన ముందడుగును సూచిస్తుంది. కఠినమైన బహుముఖ ప్రజ్ఞను అత్యాధునిక ఇంజనీరింగ్‌తో మిళితం చేస్తుంది -అన్వేషణ, ఇంజనీరింగ్ నైపుణ్యం పట్ల బ్రాండ్ శాశ్వత అభిరుచికి నిదర్శనంగా పనిచేస్తుంది.

**బీఎస్‌ఏ స్క్రాంబ్లర్ 650: ఒక డైనమిక్ కొత్త అధ్యాయం**
కొత్త BSA స్క్రాంబ్లర్ 650 క్లాసిక్ బ్రిటిష్ డిజైన్‌ను సమకాలీన ఇంజనీరింగ్‌తో మిళితం చేసి, డ్యూయల్-పర్పస్ మోటార్‌సైకిళ్లకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. బలమైన 652 cc, లిక్విడ్-కూల్డ్ సింగిల్-సిలిండర్ DOHC ఇంజిన్‌తో నడిచే స్క్రాంబ్లర్ 650 6500 rpm వద్ద 45PS, 4000rpm వద్ద కమాండింగ్ 55Nm ఉత్పత్తి చేస్తుంది. దీని 5-స్పీడ్ ట్రాన్స్‌మిషన్, స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్, 41mm టెలిస్కోపిక్ ఫోర్కులు, 5-స్టెప్ అడ్జస్టబుల్ ప్రీ లోడ్‌తో కూడిన ట్విన్ షాక్ అబ్జార్బర్‌లు అన్ని రహదారులపై సరైన సౌకర్యం, నియంత్రణను అందిస్తాయి.
కమాండింగ్ రైడింగ్ ట్రయాంగిల్, వెడల్పు హ్యాండిల్‌బార్స్, లో-డౌన్ టార్క్‌తో, స్క్రాంబ్లర్ 650 పట్టణ ప్రయాణా లకు, గతుకుల రోడ్లపై సాటిలేని చురుకుదనాన్ని అందిస్తుంది. బైక్ ఆకర్షణను విలక్షణమైన రంగులు థండర్ గ్రే, రావెన్ బ్లాక్ మరియు విక్టర్ యెల్లో – అధికం చేస్తాయి. డ్యూయల్-ఛానల్ ABS తో బ్రెంబో బ్రేక్‌లు, గ్రిప్పీ పిరెల్లి స్కార్పియన్ ర్యాలీ ఎస్టీఆర్ టైర్లు, వైర్-స్పోక్ అల్లాయ్ రిమ్ వంటి ప్రీమియం ఫీచర్లు దీని ఆకర్షణ ను పెంచుతాయి. 12-లీటర్ ఇంధన ట్యాంక్, 218 కిలోల బరువు ఏదైనా సాహసయాత్రకు సంసిద్ధతను నిర్ధా రిస్తుంది. 820 mm సీటు ఎత్తు, 1,463 mm వీల్‌బేస్ రోడ్డుపై నమ్మకంగా, కమాండింగ్ వైఖరిని అందిస్తాయి.

## స్పోర్ట్స్

# ఒకే జట్టులో షమీ, సూర్యవంశీ.. కెప్టెన్‌గా ఇషాన్..!



భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ దేశవాళీలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. మోకాలి గాయం తర్వాత జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన ఈ స్పీడ్‌స్టర్ దులీప్ ట్రోఫీ లో వికెట్ల వేటతో టీమిండియా తలుపు తట్టాలనే కసితో ఉన్నాడు. ఇషాన్ కిషన్ సారథ్యంలో ఈస్ట్ జోన్ తరఫున బరిలోకి దిగనున్నాడు షమీ. ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన శతకంతో రికార్డు సృష్టించిన వైభవ్ సూర్యవంశీ , రియాన్ పరాగ్‌లు కూడా స్క్వాడ్‌లో ఉన్నారు.ఐపీఎల్‌తో ఫామ్ అందుకున్న ఇషాన్‌కే ఈస్ట్ జోన్ పగ్గాలు అప్పగించడంతో.. సీనియర్ ప్లేయర్ అభిమన్యు ఈశ్వరన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. స్క్వాడ్‌లోని షమీకి 34 ఏళ్లు కాగా.. వైభవ్‌కు 14 సంవత్సరాలు మాత్రమే. ఇరవై ఏళ్ల వయోభేదం ఉన్న ఈ ఇద్దరూ ఒకే జట్టుకు ఆడుతుండడం విశేషం. అయితే.. రంజీ ట్రోఫీలో నిరుడు బెంగాల్ తరఫున అత్యధిక రన్స్ బాదిన సుదీప్ చటర్జీని సెలెక్టర్లు పక్కన పెట్టేశారు.

**ఈస్ట్ జోన్ స్క్వాడ్ :** ఇషాన్ కిషన్(కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్(వైస్ కెప్టెన్), సందీప్ పట్నాయక్, విరాట్ సింగ్ డెనిశ్ దాస్ శరందీప్ సింగ్ కుమార్ కుషగ్ర, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్, మనీషి, సూరజ్ సింధు జైస్వాల్, ముకేశ్ కుమార్, ఆకాశ్ దీప్, షమీ.

**స్టాండ్ బై ప్లేయర్లు :** ముఖ్తర్ హుసేన్, ఆశీర్వాద్ స్వేన్, వైభవ్ సూర్యవంశీ, సాత్విక్ సమాల్, సుదీప్ కుమార్ ఘరమి, రాహుల్ సింగ్.

దేశవాళీ సీజన్ 2025-26 దులీప్ ట్రోఫీతో ప్రారంభం కానుంది. చాలా సీజన్ల తర్వాత ఆరు జోన్లతో నిర్వహిస్తున్న ఈ ట్రోఫీ ఆగస్టు 28న షురూ అవుతుంది. జాతీయ జట్టులో చోటు ఆశిస్తున్న ఇషాన్ కిషన్, షమీలకు ఈ టోర్నీ కీలకం. ఐపీఎల్ 18వ సీజన్‌లో ఇద్దరూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడారు. కిషన్ మెరుపు సెంచరీతో అదరగొట్టినా.. ఆ తర్వాత తేలిపోయాడు. లీగ్ మ్యాచ్‌ల ఆఖర్లో మళ్లీ ఈ లెఫ్ట్ హ్యాండర్ బ్యాట్ ఝులిపించాడంతే. షమీ విషయానికొస్తే.. ఆరు వికెట్లతో తీవ్రంగా నిరాశపరిచాడు. సో.. డొమెస్టిక్ క్రికెట్‌లో ఫామ్ చాటుకొని.. టీమిండియా జెర్సీ వేసుకోవాలని ఇద్దరూ భావిస్తున్నారు. ఇద్దరికీ ఆల్ ది బెస్ట్ చెబుదామా.

## యశస్వీ, ఆకాశ్, సుందర్ విధ్వంసం.. ఇంగ్లండ్ ఎంత కొట్టాలంటే..?




అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ విజేతను నిర్ణయించే ఓవల్ టెస్టులో సమిష్టిగా రాణించిన భారత జట్టు భారీ స్కోర్ కొట్టింది. ఆతిథ్య జట్టు బౌలర్లను వచ్చినవాళు వచ్చినట్టు ఉతికేయగా.. కొండంత లక్ష్యాన్ని ముందుంచింది. మూడో రోజు ఓపెనర్ యశస్వీ జైస్వాల్(118) సెంచరీకి ఆకాశ్ దీప్ (66) తొలి అర్ధ శతకంతో విరుచుకుపడగా.. టీ సెషన్ తర్వాత రవీంద్ర జడేజా(53 ), వాషింగ్టన్ సుందర్(53 ) విధ్వంసక అర్ధ శతకంతో చెలరేగారు. జడ్డూ వెనుదిరిగాక టెయిలెండర్ల అండతో రెచ్చిపోయిన సుందర్ సిక్సర్లతో దడపుట్టించి జట్టు స్కోర్ 390 దాటించాడు. ధాటిగా ఆడబోయిన అతడు పదో వికెట్‌గా వెనుదిరగగా టీమిండియా ప్రత్యర్థికి 373 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.ఫలితాన్ని తేల్చే ఓవల్ టెస్టులో భారత బ్యాటింగ్ యూనిట్ గొప్పగా రాణించింది. ఒకరిద్దరూ విఫలమైనా.. ప్రత్యర్థికి సవాల్ విసిరే స్కోర్ చేసింది టీమిండియా. ఓవర్ నైట్ స్కోర్ 75/2తో మూడో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ మ్యాచ్‌పై పట్టుబిగించింది. రెండో రోజే మెరుపు బ్యాటింగ్‌తో అర్ధ శతకం బాదేసిన ఓపెనర్ యశస్వీ (118) మూడో రోజు అదే జోరు చూపించాడు. నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన ఆకాశ్(66) నమ్మశక్యంకాని విధంగా క్రీజులో పాతుకుపోయాడు. ఇంగ్లండ్ పేసర్ల ఎత్తుల్ని చిత్తు చేస్తూ యశస్వీ.. స్లిప్‌లో బంతిని బౌండరీ దాటిస్తుంటే ఫీల్డర్లు అయ్యో అని తల పట్టుకుంటున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 107 రన్స్ జోడించి మంచి పునాది వేశారు.

**తొలి హాఫ్ సెంచరీ..**
ఇంగ్లండ్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న ఆకాశ్ కెరీర్లో తొలి హాఫ్ సెంచరీ బాదాడు. ఓవర్టన్ ఓవర్లో అతడు బౌండరీతో ఫిఫ్టీ సాధించాడు. అతడు ఔటయ్యాక వచ్చిన కెప్టెన్ గిల్ ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. కరుణ్ నాయర్ సైతం నిరాశపరచగా.. మాంచెస్టర్ హీరో రవీంద్ర జడేజా (53), ధ్రువ్ జురెల్ (34) బాధ్యతగా ఆడారు.ఏడో వికెట్‌కు 50 రన్స్ జోడించి ఆధిక్యాన్ని 300లకు చేరింది. అయితే.. ఆ తర్వాత బంతికే ఓవర్టన్ బౌలింగ్‌లో జురెల్ ఎల్బీగా వెనుదిరిగాడు. అయినా సరే వాషింగ్టన్ సుందర్ (53) జతగా జడేజా భారీ స్కోర్ అందించే పనిలో నిమగ్నమయ్యాడు.

# స్టన్నింగ్ నిర్ణయం తీసుకున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు






**ఇస్లామాబాద్**
పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో.. పాకిస్థాన్‌తో తలపడేందుకు ఇండియా నిరాకరించిన విషయం తెలిసిందే. ఆ టోర్నీలో పాకిస్థాన్ చాంపియన్స్ జట్టుతో ఇండియా సెమీస్‌లో ఆడాల్సి ఉంది. కానీ ఇటీవల రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో .. పాక్‌తో ఆడేది లేదని ఇండియా నిశ్చయించింది. అయితే ప్రైవేటు లీగ్‌ల్లో ఆడే పాకిస్థాన్ జట్లకు తమ దేశం పేరు పెట్టకుండా ఉండేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది. టెలికామ్ ఏసియా స్పోర్ట్స్ అనే వెబ్‌సైట్‌లో దీనికి సంబంధించిన కథనం వచ్చింది.బ్రిటన్‌లో జరుగుతున్న డబ్ల్యూసీఎల్‌లో వివాదం చెలరేగడం వల్ల.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆ నిర్ణయం తీసుకున్నది. ప్రైవేటు టోర్నీల్లో ఆడే పాకిస్థాన్ జట్లకు దేశం పేరు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పీసీబీ యోచిస్తున్నది. బోర్డు డైరెక్టర్లతో జరిగిన చర్చల్లో దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో ఆడేందుకు నిరాకరించడం అంటే తమ దేశానికి చెడ్డ పేరు వస్తుందని పీసీబీ బోర్డు అభిప్రాయపడింది. భవిష్యత్తులో ప్రైవేటు లీగ్‌ల్లో ఆడే ఏ సంస్థకైనా దేశం పేరు పెట్టుకునే అనుమతి ఇవ్వబోమని పీసీబీ నిర్ణయించింది. అయితే ఈ ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్లో మాత్రం పాకిస్థాన్ లెజండ్స్ జట్టు యధావిధిగా పోటీపడనున్నది. జింబాబ్వే, కెన్యా, అమెరికా లాంటి దేశాల్లో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో అనేక సంస్థలు పాకిస్థాన్ పేరు వాడినట్లు రిపోర్టు ఉన్నది. ఒకవేళ ప్రైవేటు సంస్థలు దేశం పేరు వాడితే దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పీసీబీ వార్నింగ్ ఇచ్చింది.